నేడు పోలేపల్లి ఎల్లమ్మ అమ్మవారి సిడే

-పాల్గొననున్న ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి

బొంరాస్‌పేట్, ఫిబ్రవరి9, ప్రభాతవార్త ః

మిని మేడారంగా పిలువబడే పోలేపల్లి ఎల్లమ్మతల్లి జాతర దుద్యాల్ మండలం పోలేపల్లిలో నేడు ఎల్లమ్మతల్లి అమ్మవారి సిడే మహోత్సవం కార్యక్రమంలో ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి పాల్గోనడం జరుగుతుందని తాలుక వర్కింగ్ ప్రెసిడెంట్ మడిగే శ్రీనివాస్ తెలిపారు. నూతనంగా ఏర్పాడిన దుద్యాల్ మండలంలో రేణుక ఎల్లమ్మ దేవాలయంకు ఎమ్మెల్యే మధ్యాహ్నం 2గంటలకు వస్తున్నరని, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిఅమ్మవారి ఆశీస్సులు తీసుకోనున్నరని అయన తెలిపారు. ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

అమ్మవార్ల విగ్రహ ప్రతిష్టకు ఏర్పాట్లు

ఘట్‌కేసర్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:

ఘట్‌కేసర్ మున్సిపల్ కొండాపూర్‌లో ఆదివారం జరిగే విగ్రహ ప్రతిష్టకు ప్రజాప్రతినిధులు, నాయకులు, ఆలయకమిటీ సభ్యులు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నారు. ఆదివారం నాడు శ్రీనల్లపోచమ్మ, శ్రీఎర్రపోచమ్మ అమ్మవార్ల విగ్రహ ప్రతిష్టాపనా, బోనాల ఉత్సవాలు నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. ఈమేరకు రాష్ట్ర కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డిని గురువారం కలిసి విగ్రహ ప్రతిష్టకు హాజరు కావాలని ఆహ్వాన పత్రికను అందజేశారు. మున్సిపల్ వైస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, కౌన్సిలర్ చందుపట్ల వెంకట్ రెడ్డి, మాజీ ఎంపిటిసి చిల్కూరి గోపాల్‌రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు కొంతం లక్ష్మారెడ్డి, భాస్కర్ రెడ్డి, పన్నాల శ్రీనురెడ్డి, శ్రాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

మంత్రి మల్లారెడ్డికి ఆహ్వానం అందజేస్తున్న మున్సిపల్ వైస్‌చైర్మన్ మాధవరెడ్డి తదితరులు

కీసరగుట్ట బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేయాలి

-భక్తులకు ఇబ్బందులు ఏర్పడకుండా వసతులు ఏర్పాటు చేయాలి
-మేడ్చల్ జిల్లా నూతన కలెక్టర్ అమోయ్‌కుమార్
-కీసరగుట్టను సందర్శించిన వైనం

కీసర (మేడ్చల్ జిల్లా ప్రతినిధి) ఫిబ్రవరి 9, ప్రభాతవార్త

కీసరగుట్ట శ్రీరామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలకు (జాతరకు) అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండ తగు వసతులు కల్పించాలని మేడ్చల్ జిల్లా నూతన కలెక్టర్ ఆమోయ్ కుమార్ అధికారులను ఆదేశించారు. గురువారం మేడ్చల్ జిల్లా కీసరగుట్టను జిల్లా కలెక్టర్ సందర్శించి మహాశివరాత్రి పండుగను పురస్కరించుకుని జాతర ఏర్పాట్లపై ప్రాంగణంలో అంత పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగ జిల్లా అదనపు కలెక్టర్‌లు, సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశంను కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగ కలెక్టర్ ఆమోయ్ కుమార్ మాట్లాడుతూ కీసరగుట్ట బ్రహ్మోత్సవాలను విజయవంతంగ నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో ఉండి తమకు అప్పగించిన బాధ్యతలను నిర్వహించాలన్నారు. కీసరగుట్ట బ్రహ్మోత్సవాలు ఈ నెల 16వ తేదీ నుంచి 21వరకు జరుగనున్నట్లు తెలిపారు. బ్రహ్మోత్సవాలకు వచ్చె భక్తులకు క్యూలైన్, పార్కింగ్, స్థలాలను పరిశీలించటం జరిగిందన్నారు. ఈ నెల 18వ తేదీన మహాశివరాత్రి పండుగ సందర్భంగ భక్తులు అదిక సంఖ్యలో రానున్నందున ఆయాశాఖల అధికారులు సమన్వయంతో ఉండి తగు ఏర్పాట్లు చేయాలన్నారు. భక్తులు ఈ సంవత్సరం గుట్టకు ఎక్కువ మంది వచ్చే అవకాశం ఉందని అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు. కీసరగుట్ట శ్రీభవాని రామలింగేశ్వరస్వామిని దర్శించుకోవటానికి హైదరాబాద్‌తో పాటు ఇతర జిల్లాల నుంచి, వివిధ ప్రాంతాల నుంచి భక్తులు

కీసరగుట్ట బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను సమీక్షించిన జిల్లా కలెక్టర్ ఆమోయ్‌కుమార్, పాల్గొన్న అదనపు కలెక్టర్లు, చైర్మన్, సంబంధిత అధికారులు, తదితరులు

వచ్చే అవకాశం ఉంటుందన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని ఏర్పాట్లను వేగవంతం చేయాలని కలెక్టర్ ఆమోయ్‌కుమార్ సూచించారు. జాతరకు వచ్చె భక్తులు స్నానాలకు స్నానపు గదులు, మహిళలకు ప్రత్యేకంగ షెడ్లను ఏర్పాటు చేయాలన్నారు. ఎలాంటి ఇబ్బందులు, ప్రమాదాలు జరగకుండ చూడాలన్నారు. బ్యారికేడ్స్, దర్శనం క్యూలైన్, పార్కింగ్‌కు ప్రత్యేకమైన ఏర్పాట్లు చేయాలన్నారు. ఎండలు పెరుగుతున్నందున త్రాగునీటి సౌకర్యం కూడ పెంచాలన్నారు. జాతర ప్రాంగణం అంత కూడ పరిశుభ్రతకు స్వచ్ఛ వాతావరణం ఉండేలా చూడాలన్నారు. అత్యవసర ఆరోగ్యసేవలకు శిబిరాలకు అవసరమైన చర్యలు తీసుకోవాలని డిఎంఅండ్‌హెచ్‌ఓను ఆదేశించారు. భక్తుల కోసం ప్రత్యేకంగ బస్సులు నడపటానికి అధికారులు ఏర్పాట్లు సిద్ధం చేయాలన్నారు. కీసరగుట్ట బ్రహ్మోత్సవాల జాతరలో పూజా సామాగ్రి, ఆహారపదార్థాల నుంచి అన్ని రకాల వస్తువుల విక్రయానికి సంబంధించి ధరలు భక్తులకు అందుబాటులో ఉండేలా చూడాలని, ఎక్కువ ధరలకు విక్రయించకుండ అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. జాతర సమయంలో అగ్నిమాపక సిబ్బంది, ఫైరింజన్ అందుబాటులో ఉండాలన్నారు. జాతరకు సంబంధించి ఏమైనా ఇబ్బందులు ఉంటే తన దృష్టికి అధికారులు తీసుకరావాలని కలెక్టర్ సూచించారు. ఈ జాతరను ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో ఉండి విజయవంతం చేయాలని కలెక్టర్ అమోయ్‌కుమార్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు నర్సింహ్మారెడ్డి, అభిషేక్ ఆగస్త్య, కీసర ఆర్డీఓ రవి, కీసరగుట్ట ఆలయ చైర్మన్ రమేశ్‌శర్మ, ఆలయ ఈఓ సుధాకర్‌రెడ్డి, కీసర సర్పంచు మాధురి, ఆలయ కమిటీ సభ్యులు, జిల్లా అధికారులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కీసరగుట్ట జాతర ఏర్పాట్ల కోసం పర్యటించి పరిశీలించిన జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులు, చైర్మన్, తదితరులు

పట్టు జారిందో పైకే...

-వేళలు పాటించని ఆర్టిసీ బస్సులు
-విద్యార్థులకు తప్పని సర్కస్ ఫీట్లు

నందిగామ నుండి హైదరాబాద్ వైపు వెళ్తున్న బస్సులో ఫుట్ బోర్డులో ప్రయాణిస్తున్న విద్యార్థులు

నందిగామ ఫిబ్రవరి9, ప్రభాతవార్త :

ఆర్టిసీ అధికారుల అలసత్వం...ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యం వేరసి విద్యార్థులకు సర్కస్ ఫీట్లు తప్పడం లేదు..చుట్టూ పది గ్రామాలకు ముఖ్యకూడలిగా ఉన్న నందిగామ మండల కేంద్రంలో ఆర్టిసీ బస్సులు నిలపకపోవడంతో విద్యార్థులు, రైతులు, ఆయా శాఖల అధికారులు, ఉపాధ్యాయులు, కార్మికులు ,వ్యాపారస్థులు, ప్రయాణీకులందరూ ఇబ్బందులు పడుతున్నారు. మండల కేంద్రమైన ఎక్స్‌ప్రెస్ బస్సులు నిలపరు. వేళలు పాటించకుండా అప్పుడో ఇప్పుడో వచ్చే ఆర్టినరీ బస్సులు కిక్కిరిసిన ప్రయాణీకులతో నరకం చవిచూడాల్సిన దుస్థితి నెలకొందని విచారం వ్యక్తం చేస్తున్నారు. బస్సు దూరంగా నిలిపిన పరిగేత్తి బస్సు ఎక్కుదామన్న కాలు మోపుదామన్న జాగ దొరకక ప్రైవేటు వాహనాలను ఆశ్రయించాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన ఆర్టిసీ ఉన్నతాధికారులు ప్రయాణికుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ఉదయం సాయంత్రం వేళలో అదనపు బస్సులు నడపాలని గ్రామీణ ప్రయాణీకులు వేడుకుంటున్నారు.

ఆత్మవిశ్వాసం, కష్టపడే స్వభావం ఉండాలి

ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :

ఆత్మవిశ్వాసం, కష్టపడే స్వభావం ఉంటే ఏదైనా సాధ్యమని జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి అన్నారు. గురువారం షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఎస్సీ నిరుద్యోగ యువతకు గ్రూప్-2, 3, 4 ఉద్యోగాల కొరకు అంబేద్కర్ భవన్‌లో మూడు నెలల పాటు నిర్వహించే ఉచిత శిక్షణ శిబిరాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన గావించి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలు వేశారు. ఈ సందర్భంగా యువతను ఉద్దేశించి మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం ఒకే సంవత్సరంలో 96 వేల

ఉద్యోగాలను భర్తీ చేసేందుకు కృషి చేస్తుందని, ఇట్టి సువర్ణ అవకాశాన్ని అందిపుచ్చుకొని మంచి ఉద్యోగాన్ని స్వంతం చేసుకునేందుకు ముందుకు వెళ్లాలని సూచించారు. వివిధ కేటగిరిలో ఉన్న ఉద్యోగాల నిమిత్తం 25లక్షల మంది సిద్ధమవుతున్నారని, పోటికి భయపడకుండా ముందుకు వెళ్లాలని కలెక్టర్ తెలిపారు. విశ్వాసంతో ఏదైనా సాధించాలనే తపన ఉంటే మన ముందు ఉండే సమస్యలు ప్రతిది చిన్న విషయమేనని, విశ్వాసంతో ముందు కెళ్లితే ఏదైనా సాధించవచ్చని ఆయన అన్నారు. విద్యాభ్యాసం ఎక్కడ చేశామనేది ప్రామాణికం కాదని, ప్రభుత్వ పాఠశాలలో చదివి ఉన్నత స్థాయిలో కొనసాగుతున్న వారు కూడా ఉన్నారని కలెక్టర్ గుర్తు చేశారు. పోటీ పరీక్షల్లో ఉన్న వారందరూ ఒకటేనని, నన్ను నేను మలుచుకోవాలని, నాకంటూ ఒక విలువ రావడానికి కష్టపడాలి అనే దృఢ సంకల్పంతో ముందుకు వెళ్లాలని కలెక్టర్ సూచించారు.

-మీ కల పెద్దగా ఉండాలి
-కసి, పట్టుదల ఉంటే ఏదైనా సాధ్యం
-జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి

మీ కల పెద్దగా ఉండాలి : జిల్లా కలెక్టర్

ఆర్థిక సమస్యలతో పాటు ఎన్ని సమస్యలు వచ్చినా మీ లక్ష్యాన్ని అధిగమించి విజయం వైపు పయనించినప్పుడే మీ కల సార్థకమవుతుందని కలెక్టర్ అన్నారు. చదువు అనేది నిజాయితీగా ఉండాలి తప్ప, చదువులో నటిస్తూ... మనల్ని మనం మోసం చేసుకోకూడదని కలెక్టర్ హితవు పలికారు. మన లక్ష్యానికి ఇబ్బంది కలిగించే స్నేహితులను దూరం పెట్టాలని, ఉపయోగపడే వారిని దగ్గర తీయాలని సూచిస్తూ..ఎప్పుడూ సబ్జెక్టులోనే జీవించాలని ఎప్పుడు వాటిపైనే చర్చ ఉండాలని అదే మన సిలబస్ అయ్యి ఉండాలని అప్పుడే మా లక్ష్యాన్ని చేరుకుంటామని కలెక్టర్ అన్నారు. అలాగే మొబైల్ వాడకాన్ని పూర్తిగా పక్కకు పెట్టాలని అప్పుడే చదువుకోవడానికి ఎక్కువ సమయం దొరుకుతుందని ఆయన సూచించారు. కసి, పట్టుదలతో చదివితే ఉద్యోగ సంపాదన సమస్యే కాదని కలెక్టర్ అన్నారు. శిక్షణ సమయంలో బోధిస్తున్న పాఠ్యంశాలను బట్టీపట్టి చదివడం కాకుండా సబ్జెక్టులను సమగ్రంగా అర్థం చేసుకొని చదువుకోవాలని సూచించారు. పరీక్షల్లో నేర్చుకునేవి పూర్తిగా చేయాలని, నేర్చుకోలేనివి అంచనా వేసి రాసేలా ఉండాలని కలెక్టర్ అన్నారు. ఉద్యోగ నియామకాలు చాలా పారదర్శకంగా ,పకడ్బందీగా జరుగుతాయని అపోహలకు తావు ఇవ్వొద్దని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారి మల్లేశం, ఏఎస్‌డబ్ల్యూఓలు ఉమాపతి, వీరానందం, ఎంపిడీవో సత్తయ్య, శ్రీ అనంత పద్మనాభ కళాశాల అధ్యాపకులు, సోమయ్య, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

పోడు భూములు పట్టాలు ఇచ్చేందుకు వేగవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి

ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :

ప్రభుత్వ ఆదేశాల మేరకు పోడు భూములకు పట్టాలు ఇచ్చేందుకు నివేదికలు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి సంబంధిత అధికారులు ఆదేశించారు. గురువారం పోడు భూములపై సంబంధిత శాఖల అధికారులచే జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ, డిఆర్ఓ అశోక్ కుమార్‌లతో కలిసి కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..జిల్లాలో 426 దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి జిల్లా స్థాయి కమిటీలో ఆమోదించడంతో వీటికి పట్టాలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. 2005 డిసెంబర్ 13 కంటే ముందు పోడు భూముల్లో సాగు చేసుకుంటున్న గిరిజన రైతులకు న్యాయం చేసే విధంగా ప్రభుత్వం యోచిస్తుందని దానికి అనుగుణంగా అధికారులు పని చేయాలని ఆయన తెలిపారు. 2005 సంవత్సరం కంటే ముందు నుండి పోడు భూముల్లో సాగు చేస్తున్నట్టుగా వచ్చే అర్జీలకు గ్రామ పెద్దల అవిడేవిట, రేషన్ కార్డు వివరాలను తీసుకోవాలని అధికారులకు సూచిం చారు. అటవీ సంపదనను కాపాడాల్సిన బాధ్యతను గుర్తించి అధికారులు ఇకపైన అటవీ భూములు ఆక్రమణకు గురికాకుండా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. పోడు భూములు ప్రక్రియను ఈనెల 13 నుండి 17వరకు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశిం చారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ అధికారి కోటాజీ, వికారాబాద్ ఆర్డిఓ విజయ కుమారి, తహసీల్దార్, అటవీశాఖ అధికారులు పాల్గొన్నారు.

అక్రమ ఆయుధం కొనుగోలు కేసులో వ్యక్తి అరెస్ట్

-ఉద్దెమర్రి నగదు చోరీ, కాల్పుల కేసు నిందితుల నుంచి తుపాకి కొనుగోలు చేసిన వైనం
-పేట్ బషీరాబాద్ ఎసిపి రామలింగరాజు వెల్లడి

శామీర్‌పేట, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త

అక్రమంగ ఆయుధం (తుపాకి-తపంచ) కొనుగోలు చేసిన కేసులో శ్రీకాంత్ అనే వ్యక్తిని అరెస్ట్ చేసి రిమాండ్ చేసినట్లు పేట్‌బషీరాబాద్ ఎసిపి రామలింగరాజు పేర్కొన్నారు. గురువారం శామీర్‌పేట పోలీస్‌స్టేషన్‌లో ఈ కేసుకు సంబంధించి పేట్‌బషీరాబాద్ ఎసిపి రామలింగరాజు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగ ఎసిపి రామలింగరాజు మాట్లాడుతూ అయితే గత నెల 23వ తేదీన ఉద్దెమర్రి వైన్స్ వద్ద జరిగిన నగదు చోరీ, కాల్పుల కేసులో ఇటీవల అరెస్ట్ అయిన నిందితుల విచారించగ నిందితుడు సమూన్ అలియాస్ మమ్మద్ సమూన్‌ఖాన్ మధ్యవర్తిత్వం ద్వారా ఇదే కేసులో కీలక నిందితుడు మమ్మద్ నజీర్ నుంచి తుపాకి (తపంఛ) అక్రమంగ శ్రీకాంత్ అనే వ్యక్తి కొనుగోలు చేయటం జరిగిందన్నారు. అయితే నిందితుడు సమూన్‌ఖాన్ సిద్దిపేట్ జిల్లా కర్కపట్లలో జెసిబి ఆపరేటర్‌గ పనిచేస్తున్నారు. అయితే శ్రీకాంత్‌కు చెందిన జెసిబికి రాజస్థాన్‌కు చెందిన నిందితుడు సామూన్ ఆపరేటర్‌గ పనిచేస్తున్నట్లు తెలిపారు. నిందితుడు సామూన్ స్నేహితుడు రాజస్థాన్‌కు చెందిన మరో కీలక నిందితుడు మమ్మద్ నజీర్ అరెస్ట్ అయి రిమాండ్‌లో (జైళులో) ఉన్నారు. వీరు ఇటీవల ఉద్దెమర్రి వైన్స్ వద్ద చోరీ, కాల్పుల కేసులో నజీర్, సామూన్ నిందితులుగా ఉన్న సంగతి తెలిసిందే. అయితే సామూన్‌ను విచారించగ గత నెల రెండవ వారంలో వేరే తుపాకిని నజీర్ సమూన్ ద్వారా శ్రీకాంత్ 25వేల రూపాయలకు నాలుగు రౌండ్ల తపంఛ (తుపాకి)ను నజీర్ నుంచి అక్రమంగ కొనుగోలు చేయటం జరిగిందన్నారు. అయితే శ్రీకాంత్ తపంఛ(తుపాకి)ను గ్రామ సమీపంలోని ఫారెస్ట్ ఏరియాలోకి వెళ్లి తుపాకిని ప్రాక్టీస్ చేస్తూ మూడు రౌండ్స్‌ను గాలిలోకి కాల్చినట్లు జరిపినట్లు తెలిపారు. బుధవారం ఫోన్ ఆధారంగ పోలీసుల తనిఖీల్లో అలియాబాద్ చౌరస్తా వద్ద శ్రీకాంత్‌ను పట్టుకుని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. అయితే అతని నుంచి ఒక రౌండ్ బులెట్‌ను, తపంచ(తుపాకిని), ఒక బైక్‌ను శ్రీకాంత్ నుంచి స్వాధీనం చేసుకోవటం జరిగిందని ఎసిపి రామలింగరాజు వివరించారు. ఈ కేసును చేధించటానికి శామీర్‌పేట సిఐ సుధీర్‌కుమార్, డిఐ బి.లక్ష్మినారాయణరెడ్డి బృందాలుగ ఏర్పడి ఎస్ఐ రవికుమార్, ఎస్.వీరశేఖర్, సిబ్బంది అతన్ని పట్టుకుని అరెస్ట్ చేయటం జరిగిందని ఎసిపి రామలింగరాజు అన్నారు. శామీర్‌పేట పోలీస్ ఇన్స్‌పెక్టర్ సుధీర్‌కుమార్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

శామీర్‌పేట పోలీస్‌స్టేషన్‌లో విలేకరులతో మాట్లాడుతున్న పేట్‌బషీరాబాద్ ఎసిపి రామలింగరాజు, పాల్గొన్న సిఐ సుధీర్‌కుమార్, డిఐ లక్ష్మినారాయణ, ఎస్ఐలు, సిబ్బంది దృశ్యం

పెండింగ్ స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలి

-ఫీజురియంబర్స్‌మెంట్ చెల్లించాలి : శివాజీ

ఘట్‌కేసర్‌లో నిరసన ర్యాలీ నిర్వహిస్తున్న మండల ఎన్ఎస్‌యుఐ అధ్యక్షులు శివాజీనాయక్ తదితరులు

ఘట్‌కేసర్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:

విద్యార్థులు ఫీజురియంబర్స్‌మెంట్, పెండింగ్‌స్కాలర్ షిప్‌లను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని మండల ఎన్ఎస్‌యుఐ అధ్యక్షులు నానావత్ శివాజీనాయక్ డిమాండ్ చేశారు. విద్యార్థుల ఫీజురియంబర్స్‌మెంట్, పెండింగ్‌స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం ఘట్‌కేసర్‌లో ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. జాతీయ రహదారిపై నిరసన ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ చౌరస్తా వద్ద బైఠాయించి రస్తారోకో చేశారు. ఈసందర్భంగా మండల ఎన్ఎస్‌యుఐ అధ్యక్షులు శివాజీనాయక్ మాట్లాడుతూ ఘట్‌కేసర్ మండలంలో అర్హులైన విద్యార్థుల ఉపకారవేతనాలు, భోధనాఫీజుల చెల్లింపులు నిలిచిపోయి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. సంక్షేమశాఖలు ధరఖాస్తు పరిశీలించి నిధులు విడుదల చేసినా ఆర్థిక అంక్షల కారణంగా ఖజానా నుంచి విద్యార్థుల ఖాతాల్లోకి నిధులు జమకావడం లేదని తెలిపారు. గత మూడేళ్లుగా సంక్షేమ విద్యార్థులకు ఫీజురియంబర్స్‌మెంట్ చెల్లించకపోవడంతో ఐదువేల కోట్ల రుపాయల మేర బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని, గత రెండేళ్లుగా స్కాలర్‌షిప్‌లు చెల్లించకపోవడంతో రూ.2,900 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థుల చదువులు మందుకు సాగడం లేదని రాష్ట్ర ప్రభుత్వం ఇకనైనా బకాయిలను విడుదల చేయాలని డి మాండ్ చేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ నాయకులు వినయ్‌కుమార్, ప్రసాద్, రాకేశ్, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

ఆక్రమణలకు గురవుతున్న ఖబ్రస్తాన్ స్థలాన్ని కాపాడాలి

కందుకూరు, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:

బైరాగూడ గ్రామంలో ముస్లీంలకు సంబందించిన ఖబ్రస్తాన్ స్తలంలో జరుగుతున్న అక్రమనలు నిలువరించి మాకు న్యాయం చేయాలంటు గురువారం అ గ్రామానికి చెందిన ముస్లీం ప్రతినిధి దావూద్ ఆధ్వర్యంలో పలువురు ముస్లీంలు మండల తహసీల్దార్‌ను కలిసి వినతి పత్రాన్ని అందించారు. ఈ విషయమై వారు మాట్లాడుతూ... వందల సంవత్సరాల క్రితం నుండి గ్రామం పక్కన ఉన్న ప్రభుత్వ భూమిలో ముస్లీంలకు చెందిన సమాదులు ఉన్నాయన్నారు. గతంలో కొందరు రియల్‌ఎస్టేట్ వ్యాపారులు ఈ ఖబ్రస్తాన్ స్తలాన్ని అక్రమించడానికి ప్రయత్నించగా నేటి విద్యాశాఖ మాత్యులు అనాటి హోంశాఖ మాత్యులుగా ఉన్న సబితాఇంద్రారెడ్డి ముస్లీంలు విన్నవించుకోగా మంత్రిగారి ఆదేశాల ప్రకారం అనాటి రెవెన్యూ అధికారులు మోఖా పంచనామా చేసి సర్వే నిర్వేచేసి హద్దులు నిర్ణయించడం జరిగిందన్నారు. దాని ద్వారా ఖబ్రస్తాన్ స్తలాన్ని కాపాడుకోవడం జరిగిందన్నారు. మళ్లీ నేడు ఖబ్రస్తాన్ సమీపంలోని వెంచర్ వారు మళ్లీ ఖబ్రస్తాన్ స్థల అక్రమనకు పాల్పడుతు హద్దులు చెరిపేసి భూ అక్రమనలకు పాల్పడుతున్నారని ఈ విషయంలో న్యాయం చేయాలని రెవెన్యూ అధికారులకు వినతి పత్రం అందజేయడం జరిగిందన్నారు. ముస్లీంలకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ విషయమై అధికారులు స్పందిస్తు బైరాగూడ గ్రామంలో జరుగుతున్న భూ అక్రమనలపైన ఉన్నతాధికారులకు నివేదించి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వక్ఫ్‌బోర్డు మాజీ చేర్మెన్ యంఏ సమీర్, కందుకూరు మండల పరిషత్ కోఅప్షన్ మెంబర్ సులేమాన్, మైనారిటీ జిల్లా నాయకులు యండి దావూద్, మైనారిటీ నాయకులు యండి సర్వర్, హంజద్, యస్‌డి అహమ్మద్, ఇమ్రాన్, యండి మోయిన్, ఖాదీర్, నిజాం, ఫజల్, అందుగుల కుమార్, మైసయ్య వార్డు సభ్యులు, గుల్విబగవంత్, గుల్వి యాదయ్య, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఖబ్రస్తాన్ స్తలాన్ని ఖాపాడాలని రెవెన్యూ అధికారికి వినతి పత్రం అందిస్తున్న ముస్లీంలు

మినీ అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి

మంత్రి సత్యవతి రాథోడ్‌కు వినతి

వికారాబాద్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:

మినీ అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంత్రి సత్యవతి రాథోడ్‌ను గురువారం మినీ అంగన్వాడీ టీచర్స్ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు వరలక్ష్మీ, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు భారతి కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మినీ అంగన్వాడీ టీచర్లకు ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. త్వరలో మినీ అంగన్వాడీ టీచర్ల సమస్యలు ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. టీచర్ విధులు, ఆయా విధులు రెండు పనులు మినీ అంగన్వాడీ టీచర్లు చేస్తున్నారని మంత్రికి వన్నివించినట్లు పేర్కొన్నారు. చాలీచాలని జీతాలతో మినీ అంగన్వాడీలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మినీ అంగన్వాడీ టీచర్లను ఎలాంటి షరతులు లేకుండా మెయిన్ అంగన్వాడీ టీచర్లుగా గుర్తించాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మినీ అంగన్వాడీ టీచర్స్ సంఘం నాయకులు మహేశ్వరి, శంకరమ్మ, హేమలత, శమంత, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి సత్యవతి రాథోడ్‌కు వినతిపత్రం ఇస్తున్న మినీ అంగన్వాడీ టీచర్స్ సంఘం నాయకులు

సమస్యలపై అసెంబ్లీలో గళం వినిపించిన వికారాబాద్ ఎమ్మెల్యే ఆనంద్

వికారాబాద్ ఫిబ్రవరి 9, ప్రభాతవార్త :

అసెంబ్లీ సమావేశాల్లో గురువారం వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ తనదైన శైలిలో గళం వినిపించారు. ప్రభుత్వాన్ని పొగడ్తూనే.. నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు నిధులు కెటాయించాలని సభాదృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా వికారాబాద్‌లో నర్సింగ్ కళాశాలను ఏర్పాటు చేయాలని, అనంతగిరిలోని శ్రీ అనంత పద్మనాభ స్వామి ఆలయ అభివృద్ధితో పాటు, అనంతగిరిని పర్యాటకంగా అభివృద్ధి చేయాలని విన్నవించారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలో స్టేడియం, మర్పల్లిలో మినీ స్టేడియం ఏర్పాటు చేయాలని సభా దృష్టికి తీసుకువచ్చారు. నియోజకవర్గంలో కరెంటు సమస్యలు ఎక్కువగా ఉన్నందున మోమిన్‌పేట్ - బంట్వారం మండలాల మధ్యలో 32 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటు చేయాలని విన్నవించారు. ఆర్‌అం డ్‌బీ శాఖకు సంబంధించిన సమస్యలు చాలా ఉన్నాయని, అందులో రెండు మూడు మాత్రమే సభకు విన్నవించుకుంటానని సుతిమెత్తగా రోడ్ల సమస్యను విన్నవించారు. ధారూరు, మర్పల్లి మండల కేంద్రాల్లో రోడ్డు మధ్యలో డివైడర్ తో పాటు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని, బార్వాద్-మాలసోమారం మధ్యలో బ్రిడ్జీ నిర్మాణం చేపట్టాలని, మోమిన్‌పేట్ మండలం టేకులపల్లిలో బ్రిడ్జీ నిర్మాణం చేపట్టాలని సభా ధృష్టికి తీసుకువచ్చారు. గోధంగూడ-నాగారం రోడ్డు, వికారాబాద్-జిన్నారం రోడ్లను డబుల్ రోడ్‌గా విస్తరణ చేయాలని విన్నవించారు. అసెంబ్లీలో తనదైన శైలిలో గళం వినిపించడంపై నియోజకవర్గ ప్రజలు ఎమ్మెల్యే ఆనంద్‌పై ప్రశంసలు గుప్పించారు.

పిఆర్‌టియు ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకుంటున్న ఉపాధ్యాయులు

పాపన్నపేటలో పిఆర్‌టియు ఆవిర్భావ దినోత్సవం

పాపన్నపేట, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త: మండల కేంద్రలో పిఆర్‌టియు ఆవిర్భావ దినోత్సవాన్ని సంఘం మండల అధ్యక్షుడు మాధవరెడ్డి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ఘనంగా జరుపుకున్నారు. మండల వనరుల కార్యాలయం వద్ద జండాను ఆవిష్కరించి కార్యక్రమాన్ని జరుపుకున్నారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు చేసి సంధించుకున్న ఘనతలను ఈ సందర్భంగా మాధవరెడ్డి గుర్తు చేశారు. ఈ సందర్భంగా విశ్రాంత ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి రాజు, జిల్లా గౌరవ అధ్యక్షులు రామచంద్రచారి, సంఘం మాస పత్రిక సంపాదక వర్గ సభ్యులు వెంకటరామిరెడ్డి, రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు రాజయ్య, కృష్ణమూర్తి, కిషన్, అంజనాచారి, శ్రీనివాస్, తాళ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

ఉపాధ్యాయులైన విద్యార్థులు

మెదక్ మున్సిపాలిటీ, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త: మెదక్ పట్టణంలోని జమ్మికుంట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గురువారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 5వ తరగతికి చెందిన విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠాలు బోధించడం జరిగింది. హెడ్‌మాస్టర్‌గా సాయిరెడ్డి, ఉపాధ్యాయులుగా శ్రీజ, సంధ్య, చందన, హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్రాంరెడ్డి, ఉపాధ్యాయులు రాజగోపాల్, భూపతిగౌడ్, నర్సింహారావు, అంజమ్మ, ప్రశాంత, అతీయలు పరిశీలించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేయడం జరిగింది.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

ఉపాధ్యాయులైన విద్యార్థులు

పెద్దశంకరంపేట, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త: విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి బోధించిన తీరు అందరినీ ఆకట్టుకుంది. గురువారం మండల పరిధిలోని మాచ్చెట్‌పల్లి గ్రామంలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎంగా పోషకళ, ఉపాధ్యాయులుగా హర్షిత, శివలీల, లావణ్య, శివాజీ, హరికాంత్, దుర్గేష్, హరీష్, నాగ రాజు, యశ్వంత్ వ్యవహరించారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం విజయ్ కుమార్, హెచ్ఎం శ్రీకాంత్‌రెడ్డి, ఉపాధ్యాయులు నాగేందర్, రాజేంద్ర పర్యవేక్షించారు.

ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలి

-ఎంపిడివో రఫీక్ ఉన్నిసా

నర్సరీలో మొక్కలను పరిశీలిస్తున్న ఎంపీడీవో రఫీక్ ఉన్నీసా

పెద్దశంకరంపేట, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త: ఉపాధి హామీ పనులను కూలీలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో రఫిక్ ఉన్నీసా అన్నారు. గురువారం బుజ్రాన్‌పల్లి, గోపని వెంకటాపూర్, టెంకటి, కమలాపూర్, కె. వెంకటాపూర్, శివాయిపల్లి తదితర పంచాయితీల పరిధిలో ప్రారంభమైన ఉపాధి హామీ పనులను ఆమె పరిశీలించారు. దీంతో పాటు టెంకటిలో అంగన్వాడీ కేంద్రం, కమలాపూర్‌లో నర్సరీ పనులను పరిశీలించారు. నర్సరీల నిర్వహణలో జాగ్రత్తలు తీసుకోవాలని, మొక్కలు ఎండిపోకుండా చూడాలని గ్రామ కార్యదర్శులు, సర్పంచులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో సుధాకర్ తదితరులు ఉన్నారు.

మేకల జయరాములుపై జరిగిన దాడికి ఖండన

కొల్చారం, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త: రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షులు మాడ్యం బాబురావు, జిల్లా అధ్యక్షులు మేకల జయరాములుపై జరిగిన దాడిని కొల్చారం మండల పద్మశాలి సంఘం తరపున తీవ్రంగా ఖండిస్తున్నట్లు మండల అధ్యక్షులు అనిల్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పద్మశాలీల ఐక్యత కోసం రాష్ట్ర అధ్యక్షులు, జిల్లా అధ్యక్షులు కుల బాంధవులను కలిసేందుకు వెళ్లగా కావాలని ఉద్దేశపూర్వకంగా జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు వారు తెలిపారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన సునీతా లక్ష్మారెడ్డి

కొల్చారం, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త: మండల పరిధిలోని కోనాపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు మల్లాగౌడ్ కుమారుడు వినోద్ వివాహ వేడుకలు గురువారం కౌడిపల్లి మండలం రాయిలాపూర్ నర్సింగరావు గార్డెన్స్‌లో జరిగాయి. ఈ వివాహ వేడుకలకు రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ సునితా లక్ష్మారెడ్డి హాజరైన నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి కన్నారం రమేష్, బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు కోనాపూర్ సంతోషిరావు, వార్డు సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దేశానికే దిక్సూచి కంటి వెలుగు : సర్పంచ్, ఎంపిడివో

కొల్చారం, ఫిబ్రవరి8 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కంటి వెలుగు కార్యక్రమంలో దేశానికే దిక్సూచి లాంటిది కొల్చారం సర్పంచి సర్పంచి కరెంటు ఉమ రాజాగౌడ్, ఎంపీడీవో గణేష్‌రెడ్డి, డాక్టర్ రమేష్ నాయక్ అన్నారు. గురువారం కొల్చారంని గ్రామ పంచాయితీ కార్యాలయంలో రెండవ విడత కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని బృహత్తర కార్యక్రమం కంటి వెలుగు అని, ప్రతి ఒక్కరూ కంటి వెలుగు శిబిరంలో పరీక్షలు చేయించుకోవాలని కోరారు. గురువారం 162 మందికి కంటి పరీక్షలు నిర్వహించినట్లు డాక్టర్లు రమేష్ నాయక్, శైలేందర్ తెలిపారు. పరీక్షల అనంతరం అవసరమున్నవారికి కంటి అద్దాలు అందజేశారు. కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శిం అంజయ్య, ఏపీఎం సుశిల్వ, కారోబార్ వడ్ల ప్రభాకర్, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు,అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం పిఆర్‌టియుతోనే సాధ్యం

పిఆర్‌టియు మండల అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, అసోసియేట్ అధ్యక్షుడు సామ్యానాయక్

నర్సాపూర్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం పిఆర్‌టియు నిరంతరం కృషిచేస్తుందని సంఘం మండల అధ్యక్షుడు లక్ష్మీనారయణ, అసోసియేట్ అధ్యక్షుడు సామ్యానాయక్ అన్నారు. గురువారం నర్సాపూర్‌లోని చిల్డ్రన్ పార్క్‌లో పిఆర్‌టియు ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పిఆర్‌టియు సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ సామల యాదగిరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో పిఆర్‌టియు కీలకభూమిక పోషించిందన్నారు. ఉపాధ్యాయుల సమస్యల సాధన కేవలం పిఆర్‌టియుతోనే సాధ్యమవుతుందని చెప్పారు. రాబోవు రోజుల్లో పిఆర్‌టియు సంఘాన్ని పటిష్టపరిచి ఉపాధ్యాయుల సమస్యల సాధనకు పోరాడుతుందని తెలిపారు.

పిఆర్‌టియు ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకుంటున్న సంఘం నాయకులు

ఉపాధ్యాయులకు ప్రధానమైన సమస్యలు బదిలీలు, పదోన్నతులు ప్రకటించడానికి కృషిచేసిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కెజిబివి రాష్ట్ర అధ్యక్షురాలు స్వరూపరాణి, నర్సాపూర్ మండల ప్రధాన కార్యదర్శి ఎల్.కె.చందర్, కౌడిపల్లి మండల అధ్యక్షులు బ్రహ్మచారి, చిలిపిచెడ్ మండల అధ్యక్షులు రాఘవేందర్, శివ్వంపేట మండల గౌరవ అధ్యక్షులు రవీందర్, రాష్ట్ర జిల్లా నాయకులు వీరేషం, ధన్ సింగ్, సత్యనారాయణ, వెంకటస్వామి, లాలూ, ఇంతియాజ్, చెన్నా, రమేశ్, బీమ్లా, నాగభూషణం, రాజు, శ్రీనివాస్‌గౌడ్, కీరు, రాములు, ఆంజనేయులు, రేగన్‌నాయుడు, జెత్యా, పూర్ణచందర్, శేఖర్, నాగరాజు, నోబుల్, బాగ్యలక్ష్మి, స్వప్న, శ్రీలత, రమాదేవి, సునీత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విఘ్నేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు

గజ్వేల్, ఫిబ్రవరి 9 (ప్రభాతవార్త): గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధి ప్రజ్ఞాపూర్‌లోగల పురాతన శ్రీవిఘ్నేశ్వర దేవాలయంలో గురువారం సంకష్ట హర చతుర్థి సందర్భంగా విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా లింగంగారి రాజాగౌడ్ బాలమణి, లింగంగారి శ్రీనివాస్‌గౌడ్ చందన దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చేతిరెడ్డి లింగారెడ్డి, మామిడి నర్సయ్యగౌడ్, కుర్రె సాయిరెడ్డి, అమరవాది ప్రభాకర్, సురేష్‌గౌడ్, ప్రొద్దుటూరి నరేందర్, గొపిశెట్టి రవి, అశోక్, వెంకటచారి, చంద రమేష్, శేఖరయ్య, సందీప్, కూర నాగరాజు, కూర నరేష్ తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షురాలిగా మంజుల

బెజ్జంకి, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త : సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షురాలిగా బెజ్జంకి గ్రామ సర్పంచ్ ద్యావనపల్లి మంజులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సర్పంచ్‌లు తెలిపారు. ఈ సందర్భంగా నూతన సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షురాలిగా ఎన్నికైన మంజుల మాట్లాడుతూ సర్పంచ్‌ల సమస్యలపై పోరాటం చేస్తానన్నారు. సర్పంచ్‌ల ఫోరాన్ని మరింత పటిష్టం చేయడంతో పాటు అందరికీ అందుబాటులో ఉండి ఎలాంటి సమస్య వచ్చి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. తనపై నమ్మకం ఉంచి ఏకగ్రీవంగా ఎన్నుకున్నందులకు మండల సర్పంచ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

మ్యాన్‌హోల్ పనులు వెంటనే చేపట్టాలి : బన్నాల గీత

ఉప్పల్, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త : చిలుకానగర్ ప్రధాన రహదారిలో కూలిపోయిన మ్యాన్‌హోల్ పనులను వెంటనే చేపట్టాలని స్థానిక కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం ఉప్పల్ శ్రీనివాసా హైట్స్ వద్ద ప్రమాదవశాత్తు కూలిపోయిన సివరేజీ పైప్‌లైన్ మ్యాన్‌హోల్ పనులను పరిశీలించి తగు సూచనలు చేశారు. గణేష్‌నగర్ కాలనీవాసులు సభ్యుల నుంచి వచ్చిన సమాచారంతో వెంటనే స్పందించి పనులు చేపట్టామని పేర్కొన్నారు. చిలుకానగర్ నుంచి ఉప్పల్‌కు వెళ్లే రహదారిలో డ్రైనేజీ పొంగడంతో సమస్యను జలమండలి మేనేజర్ సత్యనారాయణకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. వెంటనే స్పందించి పనులు చేపట్టామని ఆమె తెలిపారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా పనులు పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఏదుల కొండల్‌రెడ్డి, కొక్కొండ జగన్, రామానుజం, సివరేజీ బోర్డు సిబ్బంది ఉపేందర్ పాల్గొన్నారు.

జివో 59 దరఖాస్తుదారులకు తక్షణమే రిజిస్ట్రేషన్లు

తహసీల్దార్ గౌతమ్‌కుమార్

ఉప్పల్, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త : జివో 59 దరఖాస్తుదారులకు వారం రోజుల పాటు జరిగే ప్రత్యేక డ్రైవ్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఉప్పల్ తహసీల్దార్ కె.గౌతమ్‌కుమార్ పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం ఉప్పల్‌లో విలేకరులతో మాట్లాడుతూ జివో 59 కింద గతంలో భూములను క్రమబద్ధీకరణ కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి రిజిస్ట్రేషన్లు చేస్తున్నామని తెలిపారు. డబ్బులు చెల్లిస్తే వెంటనే రిజిస్ట్రేషన్లు చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం జివో 59కు సంబంధించి ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నామని, దరఖాస్తుల పరిశీలన, రిజిస్ట్రేషన్ల ప్రక్రియ నిర్వహిస్తున్నామని, మండల పరిధిలో మొత్తం 221 మంది లబ్దిదారులకు డిమాండ్ నోటీసులు అందజేసినట్లు తెలిపారు. వీరిలో 16 మంది డబ్బులు చెల్లించారని, మిగిలిన వారు కూడా వెంటనే డబ్బులు చెల్లించి రిజిస్ట్రేషన్లు చేసుకోవాలని కోరారు. రిజిస్ట్రేషన్ల అనంతరం బ్యాంక్ రుణాలు, ఇంటి అనుమతులు కూడా తీసుకునే సదుపాయం ఉంటుందని తెలిపారు. ఉప్పల్ సర్వే ఆఫ్ ఇండియా, రామంతాపూర్, మౌలాలి హౌజింగ్ బోర్డు, చైతన్యపురిలోని ప్రభుత్వ మీసేవా కేంద్రాలలో చలాన్లు తీసి తహసీల్దార్ కార్యాలయంలో అందజేయాలని ఆయన కోరారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

జీఓ నెం59 దరఖాస్తుకు నెలాఖరు వరకు పొడగింపు

పేట్‌బషీరాబాద్, ఫిబ్రవరి9 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్‌లోని 59జీఓ కింద రెగ్యులరైజ్ చేసుకున్న వారికి ఈనెల చివరి వరకు గడువు ఉందని మండల రెనెన్యూ అధికారి రేణుక అన్నారు. గురువారం సూరారం డివిజన్ విశ్వకర్మ కాలనీలో 59జీఓ కింద ధరఖాస్తు చేసుకున్నవారికి పత్రాలు సేకరించి ఎంత రుసుము చెల్లించాలో వారికి వివరించారు. ఈ సందర్భంగా ఆర్ఐ మాట్లాడుతూ గతంలో ప్రభు త్వం పేద ప్రజల కోసం తమ భూములు 125గజాల లోపు ఉన్నవారు ధరఖాస్తు చేసుకున్న రిసిప్టు ఆధారంగా డబ్బులు చెల్లించి రెగ్యులరైజ్ చేసుకోవాలని తెలిపారు. గడువు తక్కువ ఉన్నందున అందరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

11,12 తేదీలలో ముస్లిం మహిళా సదస్సు

చార్మినార్, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త : జామితుల్ మోమినాథ్ మోమినాథ్ ఆధ్వర్యంలో మీరాలం ఈద్గాలో ఈ నెల 11,12 తేదీలలో ముస్లిం మహిళా సదస్సును నిర్వహించనున్న ట్లు జామితుల్ మోమినాథ్ అధ్యక్షులు డా.ముఫ్తీ హఫీజ్ మహ్మద్ మస్తాన్ అలీ,ప్రతినిధి డా.ముఫ్తీ హఫీజ్ మహ్మద్ సాబేర్ పాషా ఖాద్రిలు తెలిపారు.మొగల్‌పురలో గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ జామితుల్ మోమినాథ్‌లో 2500 మంది బాలికలు చదువు చున్నారని,శని,ఆదివారాలు రెండు రోజుల పాటు ఉదయ ం 9మధ్యాహ్నం 3 గంటలు వరకు మీరాలం ఈద్గాలో మహిళా సదస్సు జరుగుతుందని వారు తెలియజేశారు.జామై నిజామియా ముఫ్తీ ఖలీల్ అహ్మద్ సదస్సును ప్రార ంభిస్తారని, రాష్ట్ర హోంశాఖ మంత్రి మహమూద్ అలీ సదస్సు కు ముఖ్య అతిథిగా విచ్చేయనున్నారని వారు తెలిపారు.పలు అంశాలపై సదస్సులో చర్చ జరుగుతుందని వారు వెల్లడించారు.ఈ సమావేశంలో మాజీ ఉర్దూ అకాడమీ చైర్మన్ సయ్యద్ షా నూరుల్ హక్ ఖాద్రి,జామైతుల్ మోమినాథ్ ప్రతి నిధులు మహ్మద్ అహ్మద్ పాషా,ముఫ్తీ అబ్దుల్ రహీంలు పాల్గొన్నారు.

సౌత్ జోన్ విద్యుత్ కంట్రోల్ రూమ్ నెంబరు 8985968382

చార్మినార్,ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :

హైదరాబాద్ పాతబస్తీలోని విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేకంగా విద్యుత్ కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశామని సౌత్ జోన్ ఎస్ఇ ఖాజా అబ్దుల్ రెహ్మాన్ తెలిపారు.వేసవి కాలంతో పాటు మార్చి నెలలో ప్రారంభం కానున్న రంజాన్ మాసం సందర్భంగా విద్యుత్ కంట్రల్ రూమ్‌ను నెల కొల్పామని ఇరవై నాలుగు గంటలు ఈ విద్యుత్ కంట్రోల్ రూమ్ పని చేస్తుందని ఆయన తెలియజేశారు.నాంపల్లి గగన్ విహార్ 10వ అంతస్థులో ఉన్న సౌత్ జోన్ ఎస్ఇ కార్యాలయంలో పాతనగరం విద్యుత్ వినియోగదారుల కోసం ఈ విద్యుత్ కంట్రోల్ రూమ్ పని చేస్తుంది.విద్యుత్ సరఫరా,మీటర్లతో పాటు విద్యుత్ సమస్యలకు సంబధించిన సమస్యల పరిష్కారం కోసం వినియోగదారులు 8985968382 ఫోన్ నెంబర్‌ను సంప్రదించాలని ఆయన కోరారు.హైదరాబాద్ పాతబస్తీలోని బేగంబజర్,చార్మినార్,ఆస్మాన్ ఘడ్ డివిజన్ల పరిధిలోని తొమ్మిది ఎడిఇ విద్యుత్ కార్యాలయాలు సౌత్ జోన్ ఎస్ఇ కారా ్యలయం పరిధిలోకి వస్తాయి.కొత్తగా ఏర్పాటు చేసిన విద్యుత్ కంట్రల్ రూమ్‌లో 24 గంటలు విద్యుత్ సబ్ ఇంజనీర్లు ఫోన్‌లో అందుబాటులో ఉంటారని,వినియోగదారులు తమ సమస్యలను ఫోన్ ద్వారా తెలియ జేయవచ్చునని ఆయన తెలిపారు.రంజాన్ మాసం,వేసవి కాలం సందర్భంగా హైదరాబాద్ పాతబస్తీలో విద్యుత్ సరఫరాలో ఎటువంటి అంతరాయం కలగకుండ అన్ని చర్యలు తీసుకున్నామని సౌత్ జోన్ ఎస్ఇ ఖాజా అబ్దుల్ రెహ్మాన్ తెలిపారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

చిన్నకోడూరు, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త : మండల పరిధిలోని రామంచ ప్రాథమిక పాఠశాలలో గురువారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. డీఈవోగా నిహిత్, ఎంఈవోగా నిఖిలేష్, ప్రధానోపాధ్యాయులుగా సాయిప్రియ, ఉపాధ్యాయులుగా దీపిక, దేవిశ్రీ, హిందూ, అక్షిత, దివ్య, ఐశ్వర్య, అక్షిత, శ్రావని, మైత్రి, మనీష్, బన్నీ, అరవింద్, దినేష్‌లు వ్యవహరించారు.విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు చక్కటి విద్యాబోధన చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అబ్దుల్లా షరీఫ్, ఉపాధ్యాయులు రవీందర్‌రెడ్డి, రాములు, సురేష్‌కుమార్, సునీత, దేవిక, వాణిలు పాల్గొన్నారు. కాగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు ప్రధానం చేసి అభినందించారు.

ప్రతి రోజు నడకతో ఆరోగ్య పరిరక్షణ

సైదాబాద్, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త: వాకర్స్ ఇంటర్నేషనల్ క్లబ్ ఎపిఏయు కాలనీ అధ్యక్షుడిగా మడిగల విజయభాస్కర్‌రెడ్డి నియమితులయ్యారు. వాకర్స్ ఇంటర్నేషనల్ క్లబ్ ఆధ్వర్యంలో ఎపిఏయు కాలనీలో జరిగిన గ్రూప్ ఇన్‌స్టాలేషన్ ఆఫ్ క్లబ్స్ కార్యక్రమానికి బిజెపి నాయకులు కొత్తకాపు రవీందర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రోజు వాకింగ్ చేయడం వల్ల ఆరోగ్యాన్ని కాపాడుకోవాచ్చన్నారు. నడకను రోజు వారి దినచర్యలో ఒక అలవాటుగా మార్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ టి.చక్రపాణి, పిఏపి నాగభూషణం, గౌరవ అధ్యక్షుడు సురేందర్‌రెడ్డి, ఎవిపి మాధవరావు, ఆర్‌సి మురళికృష్ణ, డిజిఇ శ్రీనివాసచారి, ఐపిడిజి ప్రసాద్, డిసిఎస్ అమరేందర్‌రెడ్డి, డిసిటి ఎన్.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వటికలింగ విగ్రహ ప్రతిష్టాపన

మలక్‌పేట, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త: ఓల్డ్ మలక్‌పేటలోని శ్రీరామచంద్ర స్వామి దేవాలయంలో స్పటికలింగ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం ఘనంగా జరిగింది. విగ్రహ దాతలు అవంతి తరుణ్, ఆలయ ఛైర్మన్ అమర్‌నాథ్‌గౌడ్, బాబు సుదర్శన్, పూజారి శ్రీనావాస్‌ల ఆధ్వర్యంలో విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలతో వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవాల కమిటీ ఛైర్మన్ చౌకి రవికుమార్, నాయకులు నక్క అమరేందర్ గౌడ్, బాబు శ్రీనివాస్, రాజారావు గౌడ్, చౌకి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా జూలకంటి శుక్రేష్

రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియామక పత్రం అందుకుంటున్న జూలకంటి శుక్రేష్

నేరేడ్‌మెట్ ఫిబ్రవరి09 ప్రభాతవార్త: రాష్ట్ర గౌడజన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా జూలకంటి శుక్రేష్ నియమితులయ్యారు. గురువారం రాష్ట్ర అధ్యక్షులు అమరవేణి నర్సాగౌడ్, కార్యదర్శి రాగుళ్ళ సిద్ది రాములు గౌడ్‌ల చేతుల మీదుగా ఆయన నిమాయక పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్లుగీత కార్మికులు, గౌడ కులస్థుల సమస్యల పరిష్కారం కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. గౌడజన హక్కుల పోరాట సమితి పెద్దలతో క్రమశిక్షణగా నడుస్తూ అన్ని కార్యక్రమాల్లో పాల్గొంటానన్నారు. ఈ అవకాశాన్ని నాకు ఇచ్చిన కుల పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడజన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ రాష్ట్ర నాయకులు, పాల్గొన్నారు.

శివాలయంలో ప్రత్యేక పూజలు చేసిన కార్పొరేటర్

నేరేడ్‌మెట్ ఫిబ్రవరి 9 ప్రభాతవార్త: నేరేడ్‌మెట్ డివిజన్ పరిధిలోని యాప్రాల్ మల్లన్న ఆలయంలో టిఆర్ఎస్ పార్టీ డివిజన్ మహిళా అధ్యక్షురాలు శోభ దంపతులు నూతనంగా ఏర్పాటు చేసిన శివాలయంలో స్థానిక కార్పొరేటర్ కొత్తపల్లి మీనా ఉపేందర్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శివనామస్మరణతో ధ్యానం చేస్తే మనస్సుకు ఎంతో ప్రశాంతంగా వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి సర్కిల్ టిఆర్ఎస్ ఉపాధ్యక్షులు కొత్తపల్లి ఉపేందర్‌రెడ్డి, నాయకులు చెన్నారెడ్డి, మహేష్, శోభ, రమాదేవి, నవనీత పాల్గొన్నారు.

19వ ఏఐఎఫ్‌బి జాతీయ మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

నాంపల్లి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త : హైదరాబాద్ వేదికగా జరుగనున్న ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ ఏఐఎఫ్‌బి 19వ జాతీయ మహాసభల పోస్టర్‌ను హైదర్‌గూడలోని ఎస్ఎస్ఎస్‌లో గురువారం సాయంత్రం ఏఐఎఫ్‌బి కేంద్ర కమిటీ సభ్యులు, తెలంగాణ రాష్ట్ర కమిటీ ఇన్‌చార్జ్ పి.వి.సుందరరామరాజు, తెలంగాణ రాష్ట్రాధ్యక్షుడు ఆర్.వి.ప్రసాద్, ఉపాధ్యక్షుడు అంబటి జోజిరెడ్డి, కార్యదర్శులు కె.తేజ్‌దీప్‌రెడ్డి, జి.వంశీధర్‌రెడ్డి, హైదరాబాద్ జిల్లా ఇన్‌చార్జ్ రాములు, అధ్యక్షుడు సయ్యిద్ తౌఫిక్‌అలీ, ఉపాధ్యక్షుడు కె.వెంకటేష్‌యాదవ్ తదితరులు ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ స్థాపించిన ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ 19వ జాతీయ మహాసభలు హైదరాబాద్‌లో ఈ నెల 23 నుండి 26 వరకు పెద్దయెత్తున నిర్వహిస్తున్నామన్నారు. ఈ మహాసభలకు విదేశీ ప్రతినిధులు, ఏఐఎఫ్‌బి జాతీయ నాయకత్వంతోపాటు దేశంలోని 29 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల నుండి వెయ్యిమందికిపైగా ప్రతినిధులు హాజరవుతారని పేర్కొన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న దోపిడీ పాలనకు వ్యతిరేకంగా పేదలు, కర్షకుల కార్మికుల కష్టజీవుల సమస్యలు పరిష్కారానికి భవిష్యత్తులో నిర్వహించే పోరాటాలపై ఈ మహాసభలలో నిర్ణయాలు తీసుకుంటారని, సుభాష్ చంద్రబోస్ ఆశయాలకు అనుగుణంగా దేశంలోని ప్రతీ గ్రామం, నగరాలలో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్‌ను ముందుకు తీసుకువెళ్తామని ప్రకటిస్తూ ఈ మహాసభలు పార్టీ క్యాడర్‌లో ఎంతో ఆనందోత్సాహాలను కలిగిస్తుందన్న ఆశాభావం వెలిబుచ్చారు.

ఏఐఎఫ్‌బి జాతీయ మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

ఫర్టిలైజర్ దుకాణంలో రిజిష్టర్లను పరిశీలిస్తున్న ప్రవీణ్‌చారి

ఫర్టిలైజర్ దుకాణాల తనిఖీ..

కంగ్టి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త: మండల కేంద్రంలోని గ్రోమోర్ ఫర్టిలైజర్ దుకాణాన్ని గురువారం మండల వ్యవసాయాధికారి ప్రవీణ్‌చారి పరిశీలించారు. ఈ సందర్భంగా స్టాక్ రిజిష్టర్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రవీణ్ చారి మాట్లాడుతూ పాత స్టాక్‌ను తిరిగి వెనక్కు పంపించాలని, రైతులకు ఎమ్మార్పీ ధరలకే ఎరువులు, పురుగు మందులను విక్రయించాలని సూచించారు. అన్ని రిజిష్టర్లను సక్రమంగా నిర్వహిస్తూ అమ్మకాల వివర

మైనార్టీ నిరుద్యోగులకు ఇంటర్వ్యూలు

తలకొండపల్లి ఫిబ్రవరి9,ప్రభాతవార్త :

తలకొండపల్లి మండలంలోని మైనార్టీ నిరుద్యోగులు స్వయం ఉపాధి కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు గురువారం ఇంటర్వ్యూ నిర్వహించారు.మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ అధ్యక్షురాలు తిరుమణి నిర్మల శ్రీశైలం గౌడ్ ,ఎంపిడివో శ్రీకాంత్,బ్యాంకు మేనేజర్ ఆధ్వర్యంలో అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. మైనార్టీ రుణాల కోసం మొత్తం 6 యూనిట్ల గాను 15 మంది దరఖాస్తూ చేసుకున్నారు.అభ్యర్థులను ఒక్కొక్కరిగా అర్హత నైపుణ్యం తదితర అంశాలపై ఇంటర్వ్యూలో వివరాలు సేకరించారు.ఈ కార్యక్రమంలో నిరుద్యోగ అభ్యర్థులు అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపిడివో శ్రీకాంత్ మాట్లాడుతూ..అర్హత పొందిన అభ్యర్థులకు 2022=2023 సంవత్సరానికి అభ్యర్థులను ఎంపిక చేసి వారికి రుణాలు మంజూరు చేయనున్నట్లు తెలిపారు.

విద్య, వైద్యం ఉపాధి పేద ప్రజలందరికీ అందించడమే లక్ష్యం

సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి

తలకొండపల్లి ఫిబ్రవరి9,ప్రభాతవార్త :

విద్య,వైద్యం ఉపాధి పేద ప్రజలందరికీ అందించడమే ఐక్యత ఫౌండేషన్ లక్ష్యమని సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి పేర్కొన్నారు. తలకొండపల్లి మండలంలోని పడమటి తండా గ్రామపంచాయతీలో తాళ్లగుట్ట తండాలో గురువారం ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి తండా ప్రజలు గిరిజన నృత్యాలతో ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ప్రజల కొరిక మేరకు గ్రామంలో అసంపూర్తిగా ఉన్న శ్రీ సేవాలాల్ గుడి,మేరమ్మ,మహంకాళి గుడి నిర్మాణానికి సహకరిస్తానని హామి ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బుజ్జి కృష్ణ నాయక్,మాజీ సర్పంచ్ ఫూల్య నాయక్,వార్డు మెంబర్లు గోపాల్ కస్న,రఘు, పద్మ, శంకర్,గౌరిపల్లి సర్పంచ్ అనురాధ నరేందర్ గౌడ్,గ్రామపెద్దలు లక్ష్మణ్,రతన్,మేగ్యా తౌర్య,సేవ్య, బోడియా, రాము, కేశ్య, గ్రామస్తులు,ఐక్యత ఫౌండేషన్ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

తలకొండపల్లి ఫిబ్రవరి9,ప్రభాతవార్త :

తలకొండపల్లి మండలం జంగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన మీసాల బాలమ్మ అనారోగ్యంతో బాధపడుతూ మరణించడంతో ఎంపిపి తిరుమణి నిర్మల శ్రీశైలం గౌడ్ ద్వారా విషయం తెలుసుకున్న జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ దహన సంస్కారాల నిమిత్తం 3వేల రూపాయలు మరియు ఎంపిపి 2వేల రూపాయలు మొత్తం 5వేలను ఆ కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ మల్లేష్ సప్పిడి రమేష్,శేఖర్ గౌడ్,మైపయ్య, పరమేష్, మధు, బాల స్వామి,తదితరులు పాల్గొన్నారు.

జాకారంలో మహాపడిపూజ

మెట్లపూజ నిర్వహిస్తున్న సర్పంచ్ రాణి శ్రీశైలం దంపతులు

జిల్లెడు చౌదరిగూడ, ఫిబ్రవరి 09,(ప్రభాతవార్త):

జిల్లెడు చౌదరిగూడ మండలంలోని జాకారం గ్రామంలో గురువారం జ్యోతిర్లింగ మహాపడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ సర్పంచ్ రాణి శ్రీశైలం దంపతుల నూతన గృహ ప్రవేశం నిర్వహించి పడిపూజ కార్యక్రమాన్ని చేపట్టినట్లు గురుస్వామి కమ్మమి భూపాల చారి తెలిపారు. ఈ సందర్భంగా మెట్లపూజ నిర్వహించి శివనామస్మరణ చేశారు. మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన శివ స్వాములు పూజ కార్యక్రమంలో పాల్గొని స్వామివారికి మొక్కలు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో యాదయ్య, రామకృష్ణ, వెంకట్రాంరెడ్డి, అంజి, మారుతి, బాల్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

విలువలతో కూడిన రాజకీయాలు చేయాలి

-కాంగ్రెస్ నేతలకు బీఆర్ఎస్ నాయకులు హెచ్చరిక

నందిగామ ఫిబ్రవరి9,ప్రభాతవార్త :

రాజకీయాలు శాశ్వతం కావని,ప్రజాప్రతినిధిగా ఎదిగిన వారు నోరు అదుపులో పెట్టుకోకుండా దిగజారీ మాట్లాడడం సమంజసం కాదని గురువారం బిఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ నేతలను ఉద్దేశించి మాట్లాడారు...బలిసినోళ్లకే దళితబంధు ఇచ్చారని నందిగామ ఎంపిటిసి=2 కొమ్ముకృష్ణ మాట్లాడడం దురదృష్టకరమన్నారు.నిన్నగాక మొన్న జరిగిన బడ్జెట్‌లో అందరికి దళితబంధు వర్తింపజేస్తామని సిఎం కెసిఆర్ ప్రకటిచారని అన్నారు.అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్న మా నేతలను రౌడీలు,గుండాలు అని సంబోధించడం బావ్యం కాదని,ఇలాంటి వ్యాఖ్యాలు పునారావృత్తం అయితే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు.ఈ సమావేశంలో సింగిల్ విండో డైరెక్టర్ దార సురేష్,బీఆర్ఎస్ నాయకులు తుప్పుడు నర్సింహ్మ,పలువురు కార్యకర్తలు ఉన్నారు.

బలిసినోళ్లకే దళితబంధు అనడంలో తప్పేంటి ?

భూమి బుట్ట,కూడు గుడ్డ నిలువనీడలేని నిరుపేదలకు దళితబంధు ఇస్తామని చెప్పి అర్హులను పక్కన బెట్టి అన్ని ఉన్నోళ్లకు దళితబంధు ఇచ్చారని తాను మాట్లాడడంలో తప్పేంటనీ నందిగామ ఎంపిటిసి కొమ్ముకృష్ణ చెప్పారు.నాకు చదువు రాదని ఏమి తెలియదని అవహేళన చేసి మాట్లాడడం ఎంతవరకు సమంజసమన్నారు.దళితబంధు బలిసినోళ్లకు చెందిందా? లేదా నిరుపేదలకు చెందిందా? అనిదానిపై నేను బహిరంగ చర్చకు సిద్ధమని సవాలు విసిరారు.

శరవేగంగా గుడి నిర్మాణ పనులు

తలకొండపల్లి ఫిబ్రవరి9,ప్రభాతవార్త : శరవేగంగా పోచమ్మ తల్లీ గుడి నిర్మాణ పనులు జరుగుతున్నాయి.గురువారం తలకొండపల్లి మండలం చీపునుంతల గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న పోచమ్మతల్లీ గుడి స్లాబ్ పనులను పలువురు నాయకులు పాల్గొన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బండి రఘుపతి,గుజ్జుల మహేష్,నారోత్తమ రెడ్డి,శ్రీశైలం,జనార్ధన్ రెడ్డి,వెంకట ,రాజిరెడ్డి,వి.రమేష్, బి.రాములు, సిలారి,శ్రీరాములు,గిరి,మధు,దర్శన్,జంగిలి,నరేష్,నరసింహ,దేశరతం,శ్రీను,మల్లయ్య,జంగయ్య,చెన్నయ్య,యాదగిరి,గోపాల్,రమకిస్తయ్య ,తదితరులు పాల్గొన్నారు.

మన ఊరు-మన బడితో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి

-తాళ్లపల్లిగూడ సంక్షేమ,అభివృద్ధికి సుమారు రూ.8.41కోట్లు ఖర్చు
-పేదల ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం రూ.3లక్షలు ఆర్థిక సహాయం
-బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డి(బంటి)

ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న మన ఊరు-మన బడి కార్యక్రమంతో ప్రైవేటు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి చెందుతున్నాయని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డి అన్నారు..ప్రగతి నివేదన పాదయాత్రలో భాగంగా 19వ రోజు మంగళవారం రాత్రి మంచాల మండలం తాళ్లపల్లిగూడ గ్రామంలో జరిగింది.గ్రామంలోని ప్రతి కాలనీలో,ప్రతి గడపకు తిరుగుతూ ప్రభుత్వం చేసిన అభివృద్ధి..చేయాల్సిన పనులను ప్రజలకు వివరించారు.అదేవిదంగా సమస్యలు అడిగి తెలుసుకోని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.అభివృద్ధి పనుల్లో భాగంగా గ్రామంలో సుమారు రూ.8.41 కోట్లు ఖర్చు చేసినట్లు చెప్పారు. గ్రామంలో ప్రతి నెల 108 మందికి పెన్షన్ల కోసం రూ.4.10కోట్లు,రైతు బందు పథకంతో సుమారు 581 మందికి దాదాపు రూ.59.81కోట్లు ప్రభుత్వం ఇస్తుందన్నారు.గ్రామంలో ఖాళి స్థలం ఉండి ఇంటి నిర్మాణం చేసుకోవాలనుకునే వారికి ప్రభుత్వం రూ.3లక్షలు ఇస్తుందన్నారు.ఇళ్ళు నిర్మాణం చేసుకోవాలను కునేవారు మీసేవాలో ధరఖాస్తు చేసుకోవాలని చెప్పారు.రైతులు పంట పెట్టుబడి కోసం తీసుకున్న పంటరుణాలు మాఫి చేయడానికి నిర్ణయం తీసుకుందన్నారు.వచ్చే నెలలో రూ.90వేలలోపు పంట రుణాలను ప్రభుత్వం మాఫి

ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుంటున్న ప్రశాంతఖ రెడ్డి (బంటి)

చేస్తుందన్నారు.గ్రామంలో క్రీడాకారులను ప్రోత్సహించేందుకు యువతకు వాలిబాల్,క్రికేట్ కిట్లను అందజేశారు.కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కుకుడాల అంజిరెడ్డి,పార్టీ మండల అద్యక్షులు చీరాల రమేష్,ప్రధాన కార్యదర్శి బహుదూర్.మార్కెట్ కమిటీ చైర్మన్ చంద్రయ్య,ఎంపిపి నర్మదా, గ్రామ సర్పంచ్ శ్రీనివాస రెడ్డి,ఎంపిటిసిలు సుకన్య,శేఖర్ రెడ్డి,అనిత, వెంకటేష్,గ్రామ అధ్యక్షుడు రాజేష్,కార్యదర్శి గణేష్,పరమేష్,ఏయంసి డైరక్టర్ జానీ పాష,యువజన విభాగం మండల అధ్యక్షుడు బద్రీనాథ్ గుప్త.నాయకులు, బివైఎఫ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అట్టహాసంగా హాత్ సే హాత్ జోడో పాదయాత్ర ప్రారంభం

హాత్ సే హాత్ జోడో పాదయాత్రలో పాల్గొన్న మల్‌రెడ్డి రంగారెడ్డి

యాచారం, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

బడుగు బలహీనవర్గాలకు సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో అందాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని మాజీ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని నల్లవెల్లి, మాల్, కిషన్‌పల్లి, తమ్మలోనిగూడ, చింతపట్ల గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు

సంక్షేమ పథకాలన్ని సంపన్నులకే చేరుతున్నాయి: మల్‌రెడ్డి రంగారెడ్డి

రాహుల్‌గాంధీ పిలుపు మేరకు హాత్ సే హాత్ జోడ పాదయాత్రను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అట్టహాసంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మల్‌రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలన్నీ సంపన్నులకే దక్కుతున్నాయని, నిరుపేదల సంక్షేమాన్ని గాలికొదిలేస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేస్తూ తాకట్టు పెట్టే పరిస్థితి నెలకొందన్నారు. కేంద్ర ప్రభుత్వం అందించే ఆవాస్ యోజన నిధులు దారి మళ్లాయని, నిరుపేదల సంక్షేమం నీరుగారిందన్నారు. కాళేశ్వరం పేరుతో నిధులు దారి మళ్లించి దుర్వినియోగం చేశారని దుయ్యబట్టారు. కెసిఆర్, కెటిఆర్‌లకు కాలం దగ్గర పడిందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు దూసర రమేష్, పడకంటి కవిత శేఖర్‌గౌడ్, సరిత పాండురంగారెడ్డి, ఎంపిటిసిలు లక్ష్మీపతిగౌడ్, జ్యోతి అరవింద్‌నాయక్, కాంగ్రెస్ నాయకులు చిలుక మధుకర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మస్క నరసింహ, గజ్జి రామకృష్ణ యాదవ్, మాజీ ఎంపిటిసి మోతే శ్రీశైలం, గిరమోని రవీందర్, కోరె జగదీష్ రావు, మాజీ ఎంపిపి రాచర్ల వెంకటేశ్వర్లు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్‌ను కలిసిన జనసేన నాయకులు

సమస్యల పరిష్కారానికి వినతిపత్రం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 9, ప్రభాతవార్త

మేడ్చల్ జిల్లా కలెక్టర్ ఆమోయ్‌కుమార్‌ను జనసేన నాయకులు కలెక్టరేట్‌లో కలిసి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రాన్ని కలెక్టర్‌కు అందజేశారు. గురువారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌కు జిల్లా పరిధిలోని ఉప్పల్ నియోజకవర్గంకు చెందిన జనసేన నాయకులు కలెక్టరేట్‌కు విచ్చేసి కలెక్టర్‌ను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. జనంతో జనసేన కార్యక్రమంలో భాగంగ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకరావటం జరిగిందన్నారు. ఉప్పల్ నియోజకవర్గంలో 5లక్షల మంది ప్రజలు ఉన్నా ప్రభుత్వ జూనియర్ కళాశాల లేదని, ప్రభుత్వ ఆసుపత్రి లేదని, కుశాయిగూడ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లాల్సి వస్తుందన్నారు. ఆసుపత్రితో పాటు ప్రభుత్వ స్కూళ్లలోనూ పారిశుద్ధ్య కార్మికుల కొరత ఉందని, సమస్యలు ఉన్నట్లు జనసేన నాయకులు వివరించారు. ప్రజల పక్షాన జనసేన ఉంటుందని సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని జిల్లా కలెక్టర్‌ను

మేడ్చల్ జిల్లా కలెక్టర్‌ను కలిసి సమస్యల పరిష్కారానికి వినతిపత్రం అందజేసిన జనసేన నాయకుల దృశ్యం

కోరటం జరిగిందన్నారు. నియోజకవర్గ నాయకులు కె.శివ కార్తిక్‌లతో పాటు నాచారం డివిజన్ జనసేన నాయకులు రామ్‌కృష్ణారెడ్డి, చర్లపల్లి డివిజన్ నాయకులు నాగరాజు, శివ, రమేశ్,శేఖర్, సత్యనారాయణ, రాము, భీమ్ సీతారాం తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ ప్రజా వ్యతిరేక విధానాలు ఎండగట్టాలి

బిజెపి నాయకులు

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :

బిజెపి రాష్ట్ర సూచన మేరకు ఈనెల 10 నుంచి 25 వరకు స్ట్రీట్ కార్నర్ సమావేశాలు జిల్లాలోని అన్ని మండలాల్లోగల శక్తి కేంద్రాల్లో నిర్వహించి పార్టీ సత్తా, శక్తి చాటి చెప్పాలని ఆ పార్టీ సీనియర్ నాయకులు సిద్దిపేట పాలక్ దేశ్‌పాండే పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో గురువారం జిల్లా అధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలోని బిఆర్ఎస్ సర్కారు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లో ఎండగట్టాలన్నారు. బిఆర్ఎస్ పాలనలో ప్రజలు విసిగిపోయి ఉన్నారని బిఆర్ఎస్‌ను ఎదుర్కొ నేది బిజెపినని తెలిపారు. సిఎం కెసిఆర్‌ను గద్దె దించేవరకు బిజెపి శ్రేణులు సైనికుల్లా పనిచేయాలన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు అంజన్ కుమార్, మోహన్‌రెడ్డి, ఉపేందర్‌రావ్, రామచ ంద్రం, శ్రీనివాస్‌యాదవ్, మల్లేశం యాదవ్, నరేష్,వెంకటేశం, శివకుమార్, పాల్గొన్నారు.

ఘనంగా పిఆర్‌టియు ఆవిర్భావ వేడుకలు

మర్కుక్, ఫిబ్రవరి 9 (ప్రభాతవార్త): పిఆర్‌టియు 52వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండల పరిధిలోని దామరకుంట ప్రాథమిక పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పిఆర్ టియు మండల అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, జిల్లా అధ్యక్షుడు శశిధర్‌శర్మ హాజరయ్యారు. అనంతరం శశిధర్‌శర్మ మాట్లాడుతూ సామాల యాదగిరి 1971 ఫిబ్రవరి 9న పంచాయతీరాజ్ టీచర్స్ కోసం స్థాపించారని, ఇదే రోజు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రఘోత్తంరెడ్డి జన్మదినం కాగా కేక్ కటిచేయ డం జరిగిందన్నారు. ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించే ఏకైక సంఘం పిఆర్‌టియు అని తెలిపారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి తుమ్మ కుమార్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు ఎన్.లక్ష్మినారాయణ, రజిత, రాష్ట్ర ఉపాధ్యక్షులు నర్సింలు, షాబొద్దీన్, రాష్ట్రకార్యదర్శి శ్రీనివాస్ చారి, సీనియర్ నాయకులు వైవిఎన్.రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, కేశవరెడ్డి, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు. అనంతరం వర్ధరాజ్‌పూర్ గ్రామంలోని ప్రసిద్ధిగాంచిన హనుమాన్ దేవాలయంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రఘోత్తంరెడ్డి జన్మదినం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.

4వ వార్డులో కంటి వెలుగు ప్రారంభం

గజ్వేల్, ఫిబ్రవరి 9 (ప్రభాతవార్త): గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 4వ వార్డులో గురువారం కంటి వెలుగు కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ విద్యాధర్, కౌన్సిలర్ పంబాల అర్చన శివకుమార్ ప్రారం భించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ అర్చన శివకుమార్ మాట్లాడుతూ సిఎం కెసిఆర్ పేద ప్రజల బాగు కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతూ రాష్ట్రాన్ని దేశంలోనే ప్రథమ స్థానంలో నిలుపుతున్నట్లు తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ రాబోయే రోజుల్లో దేశంలో విప్లవాత్మక మార్పులు తేవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చంద్రశేఖర్‌కు జీవన సాఫల్య పురస్కారం

నాగారం ఫిబ్రవరి9,ప్రభాతవార్త : హైసియా (హైదరాబాద్ సాఫ్ట్ వేర్ ఎంటర్‌ప్రైజెస్ అసోసియేషన్) తన ప్రతిష్టాత్మక వార్షిక సమ్మిట్ అండ్ అవార్డ్స్ 2023ని ఘనంగా నిర్వహించింది.ఇందులో కాన్ఫరెన్స్,ప్రొడక్ట్ ఎక్స్ పో,వార్షిక పరిశ్రమ అవార్డులు ఉన్నాయి.ఈ ఏడాది రీ-ఇమాజిన్,రీ-థింక్ అండ్ రీ బిల్డ్ ది ఫ్యూచర్ అనే థీమ్‌ను ఈ కాన్ఫరెన్స్ తీసుకుంది.ఈ సందర్భంగా అహూతులను స్వాగతిస్తూ హైసియా ప్రెసిడెంట్ మనీషా సాబూ మాట్లాడారు..తెలంగాణ ఐటీ పరిశ్రమ ముందంజలో ఉందని భావిస్తున్నాం..ఈ సరైన సమయంలో మనం పునరాలోచించాలి,పున: సమీక్షించాలి, భవిష్యత్తును పునర్నిర్మించాలి,వచ్చే 3 సంవత్సరాలలో దేశంలో 2 మిలియన్ల ఐటీ ఉద్యోగాలు వస్తాయని అంచనా,ఇందులో 30-40శాతం మాత్రమే సాంప్రదాయ ఐటీ సేవల సంస్థల నుంచి ఉంటాయి.తెలంగాణలో ఇన్నోవేషన్,స్టార్టప్‌లను ప్రదాన స్రవంతిలోకి తీసుకురావడానికి హైసియా ప్రణాళికలు రూపొందిస్తుందని ఆమె వివరించారు. హైసియా తన ప్రతిష్టాత్మకమైన జీవన సాఫల్య అవార్డును మంత్రి కెటిఆర్ చేతుల మీదగా ఐఏఎస్ (రిటైర్డ్) అధికారి ఆర్ చంద్రశేఖర్‌కు ప్రదానం చేసింది. ఐటీ పరిశ్రమకు ముఖ్యంగా హైదరాబాద్ పరిశ్రమకు చేసిన సేవాలకు గాను ఈ అవార్డు అందించారు.

ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలి

బిసి సంక్షేమ అధికారి సరోజన

మిరుదొడ్డి, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త: కంటి వెలుగు కార్యక్రమాన్ని గ్రామస్థులు సద్వినియోగం చేసుకోవాలని బీసీ సంక్షేమశాఖ అధికారి సరోజన అన్నారు. గురువారం మండల కేంద్రంలోని స్థానిక గ్రామ పంచా యతీలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని అమె సందర్శించారు. అనంతరం అమె మాట్లాడుతూ ప్రభుత్వం వైద్యరంగానికి ఎంతో ప్రాధా న్యత ఇస్తుందన్నారు. కంటి వెలుగు శిబిరంలో ప్రతి ఒక్కరు చికిత్సలు చేయించుకోవాలన్నారు.

మౌలానా హత్య కేసులో ఇద్దరు నిందితుల అరెస్ట్

-వివాహేతర సంబంధమే కారణం

ఘట్‌కేసర్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:

మద్యంలో విషం కలిపి తాగించి భర్తను హత్య చేసిన భార్యను ఆమె ప్రియుడిని ఘట్‌కేసర్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ వి.అశోక్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. అవుషాపూర్ గ్రామానికి చెందిన షహ్నాబీ (40) వివాహేతర సంబంధంతో ప్రియుడు బెజిలి బాబు అలియాస్ ఎరుకుల బాబు (42) తో కలసి తన భర్తకు విషం ఇచ్చి హత్య చేయగా ఇద్దరు నిందితులను గురువారం అరెస్ట్ చేసినట్లు తెలిపారు. ఈకేసులో మోనోక్రోటాపాస్ పురుగులమందుడబ్బా, మొబైల్‌ఫోన్, 180 ఎంఎల్ ఓసీ కా ర్టర్, 90 ఎంఎల్ ఓసీ బాటిల్, ఇంజక్షన్ సిరంజీలను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. అవుషాపూర్‌కు చెందిన షేక్‌మౌలానా ఈనెల 5న గుర్తుతెలియని విషం మద్యంలో కలిపి తాగాడని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఈనెల 7న నాగారంలోని ధరణి ఆసుపత్రిలో మృతిచెందాడని అతని భార్య షహ్నాభీ ఘట్‌కేసర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈమేరకు సెక్షన్ 174 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన ఘట్‌కేసర్ పోలీసులు మృతుని ఇంటి పరసరాలను పరిశీలించి స్థానికులు, మృతుని బంధువుల ద్వారా పలు విషయాలను సేకరించారు. మౌలానా భార్య షహ్నాభీతో బిజిలి బాబుకు అక్రమ సంబంధం ఉందని నిర్ధారణ కావడంతో వారిని అదుపులోకి తీసుకొని విచారించగా నిజం బయటకు వచ్చింది. మద్యంలో పురుగుల మందు కలిపి తాగించి తాము హత్య చేసినట్లు వారు ఒప్పుకున్నారు. మృతుడు మౌలానా 7 సంవత్సరాలుగా దుబాయ్‌లో పనిచేస్తున్నాడని ఏడాదికి రెండు నెలలు అవుషాపూర్‌లో ఉండి వెళ్లేవాడని తెలిపారు. ఈక్రమంలో ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేసే ఎరుకల బాబుతో షహ్నాబీకి సన్నిహితం ఏర్పడి వివాహేతర సంబంధం పెట్టుకున్నారు. 10 నెలల క్రితం మౌలా నా అవుషాపూర్‌కు వచ్చినప్పుడు బార్యతో బాబుకు ఉన్న అక్రమ సంబంధాన్ని గుర్తించడంతో భార్యాభర్తల మధ్య గొడవ జరిగింది. దీంతో ప్రియుడి బాబు మౌలానాను అడ్డు తొలగించుకునేందుకు అతని భార్య షహ్నాబీతో కలిసి హత్యకు పథకం వేసుకున్నారు. ఈనెల 5న బాబు పురుగుల మందు డబ్బాను వ్యవసాయక్షేత్రం నుంచి తెచ్చి, విస్కీ సీసా, ఖాళీ మద్యం సీసాలను వైన్స్‌లో కొనుగోలు చేసి మద్యంలో పురుగుల మందు కలిపి మౌలానా భార్య షహ్నాబీకి ఇచ్చి ఫ్రిడ్జ్‌లో పెట్టి ఉంచారు. మౌలానా అతని కుమారుడితో కలిసి షికారుకు వెళ్లి ఇంటికి చేరుకొని అలసిపోయి ఉండటంతో భార్య షహ్నాబీ అతనికి మద్యం సీసాను ఇవ్వగా అతను తాగి కడుపుమంటతో అరుపులు చేస్తూ వాంతులు చేసుకోగా వెంటనే ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మౌలానా ఈనెల 7న చనిపోయాడు. ఈకేసులో షహ్నాబీ ఆమె ప్రియుడు ఎరుకలబాబులను అరెస్ట్ చేశామని రాచకొండ సీపీ, జేసీపీ, డీసీపీ, ఏసీపీల పర్యవేక్షణలో కేసును చేదించామని సీఐ పేర్కొన్నారు.

సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన

తొగుట, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త : మండల పరిధిలోని కాన్గల్‌లో రూ. 10 లక్షలతో నిర్మించ తలపెట్టిన సీసీ రోడ్డు పనులను సర్పంచ్ ప్రేమల చంద్రారెడ్డి, వైస్ ఎంపిపి బాసిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీసీ రోడ్ల పనులను త్వరగా పూర్తి చేసి వినియోగంలోకి తెస్తామన్నారు. గ్రామాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యమన్నారు. సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన మంత్రి హరీష్‌రావు. ఎ ంపి ప్రభాకర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ మల్లయ్య, కార్యదర్శి, పాల్గొన్నారు.

దేశానికే ఆదర్శం కంటి వెలుగు

-ఎంపిపి మాలోతు లక్ష్మీభీలునాయక్..జడ్పిటిసి మంగశ్రీనివాస్

అక్కన్నపేట, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన కంటి వెలుగు కార్యక్రమం దేశానికే ఆదర్శం అని ఎంపిపి మాలోతు లక్ష్మీభీలునాయక్,జడ్పిటిసి భూక్య మంగ శ్రీనివాస్‌లు అన్నారు.గురువారం రోజున అక్కన్నపేట మండలంలోని మసిరెడ్డితండా గ్రామ పంచాయతీలో కంటి వెలుగు కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ జాతోతు రవినాయక్‌తో కలసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మోహన్‌నాయక్, కార్యదర్శి రాజుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

సిసి రోడ్డుకు రూ.5లక్షల మంజూరు

తలకొండపల్లి ఫిబ్రవరి9,ప్రభాతవార్త :

మండలంలోని గ్రామాల అభివృద్ధికి సహకారం అందిస్తానని జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ పేర్కొన్నారు.తలకొండపల్లి మండలం కోరింతకుంట తండా గ్రామ పంచాయతీ అభివృద్ధి పనుల కోసం జడ్పిటిసి నిధుల నుండి 5లక్షల రూపాయల ప్రోసిడింగ్‌ను ఉప సర్పంచ్ మూడవత్ రవీందర్‌కు జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ అందజేశారు.ఈ కార్యక్రమంలో గడ్డమీద తండా సర్పంచ్ ఈశ్వర్ నాయక్,ఉప సర్పంచ్ మూడవత్ రవీందర్,బాలు సక్రు చందర్,తదితరులు పాల్గొన్నారు.

లింగ నిర్ధారణ కేసులో నిందితులకు జరిమానా

ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:

యాచారం మండలం మాల్ గ్రామంలో కొంత మంది డాక్టర్లు అక్రమంగా లింగ నిర్ధారణ పరిక్షలు నిర్వహిస్తున్నారని ఆ వైద్యులపై యాచారం పోలీస్ స్టేషన్లో గతంలో కేసు నమోదైన విషయం తెలిసిందే.లింగనిర్ధారణకు పాల్పడిన వైద్యులు ఇబ్రహీంపట్నం కోర్టులో జడ్డి ముందు నేరాన్ని ఒప్పుకున్నట్లు సమాచారం. నిందితులకు న్యాయయూర్తి పదివేల రూపాయల జరిమాన విదించినట్లు తెలిసింది.

ఈ పంచాయతీ ఆపరేటర్ల సంఘం క్యాలెండర్ ఆవ

పిఆర్‌టియు సంఘం ఆవిర్భావ దినోత్సవం

పరిగి ఫిబ్రవరి9,ప్రభాతవార్త :

పరిగి నియోజవర్గం కుల్కచర్ల మండలంలో పిఆర్‌టియు 52వ సంఘ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి హాజరైన సంఘం నాయకులు మాట్లాడుతూ....1971లో సామల యాదగిరి ఈ సంఘాన్ని స్థాపించడం జరిగింది. నాటి నుండి నేటి వరకు ఉపాధ్యాయ సమస్యలను సాధించడంలో పిఆర్టియు పాత్ర చాలా గొప్పది అని చెప్పారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు వెంకటయ్య, గౌరవ అధ్యక్షుడు రాఘవేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బస్వరాజ్, మండల విద్యాధికారి అబీబ్ అహ్మద్, రాష్ట్ర పెంటయ్య, సతీష్, నర్సింలు, తావూరియా, వెంకటయ్య, జిల్లా నాయకులు మహేశ్వర్ రెడ్డి, ప్రవీణ్, నరసింహారెడ్డి, సుధీర్, శివప్రసాద్, మండల నాయకులు శ్రీనివాస్, శేఖర్, సంతోష్, బస్వరాజ్, బాల్యా, దేవుల, దస్తయ్య, రమేష్, తిరుపతి రెడ్డి, వెంకటేశ్వరరావు, శంకర్, కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు శిబిరం ప్రారంభం

చౌడపూర్ ఫిబ్రవరి9,ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కంటి వెలుగు పథకం, గురువారం మండల పరిధిలోని మరికల్ గ్రామంలో ప్రారంభించారు. కంటి వెలుగు శిబిరం ఈ నెల 24వ తేది వరకు మరికల్ గ్రామంలో నిర్వహిస్తారని 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరికి కంటి పరీక్షలు నిర్వహిస్తామని అవకాశాన్ని ప్రజలు ఉపయోగించుకోవాలని అధికారులు తెలిపారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ పాండురంగయ్య, వైద్యాధికారి విజయలక్ష్మి, ఎంపిటిసి సత్య, మెడికల్ ఆఫీసర్ శ్రీజ, సూపర్‌వైజర్ కలమ్మ, శరభలింగం, దమయంతి పంచాయతీ సెక్రెటరీ పరమేశ్వరి, ఏఎన్ఎం ఇందిర, శకుంతల, ఆశా కార్యకర్తలు ప్రమీల అంజమ్మ, రాజేశ్వరి, నిర్మల ,భాగ్య, అంగన్‌వాడీ కార్యకర్తలు ఇందిరా, బాలమణి పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నా

: సర్పంచ్ వెంకటేశ్ గౌడ్

కొర్రెముల గ్రామ సభలో మాట్లాడుతున్న సర్పంచ్ వెంకటేశ్ గౌడ్

ఘట్‌కేసర్ రూరల్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:

గ్రామంలో నెలకొన్న సమస్యలను దశల వారిగా పరిష్కరిస్తున్నట్లు సర్పంచ్ ఓరుగంటి వెంకటేశ్ గౌడ్ అన్నారు. ఘట్‌కేసర్ మండలం కొర్రెముల గ్రామంలో గురువారం సర్పంచ్ అధ్యక్షతన గ్రామ సభ జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సభకు విచ్చేసిన గ్రామస్తులు ఆయా వార్డుల్లో నెలకొన్న సమస్యలను గ్రామ సభ దృష్టికి తెచ్చారు. గ్రామసభలో సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో అయా వార్డుల్లో నెలకొన్న సమస్యలను దశల వారిగా పరిష్కరిస్తున్నట్లు పేర్కొన్నారు. గతంలో గ్రామ సభలో లేవనెత్తిన సమస్యలను పరిష్కరించినట్లు సర్పంచ్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ కందుల రాజు ముదిరాజ్, కార్యదర్శి కవిత, వార్డు సభ్యురాలు వి. అరుంధతి, స్థానిక నాయకులు వంగాల సురేందర్ రెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు.

ముందస్తు అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

- సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్

పోలీస్టేషన్‌లో సీపీఎం నాయకులు శ్రీనివాస్

తాండూరు, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త :

పోలీసుల ముందస్తు అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం శ్రీనివాస్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే ఇవ్వాలని, ఇంటి స్థలాలు ఉన్న ప్రతి కుటుంబానికి రూ.5లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ గురువారం హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు దగ్గర చేపట్టిన ధర్నాకు వెళ్తున్న సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్‌ను తాండూరు పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్టేషన్‌కు తరలించారు. ఈ క్రమంలో ఆయన మాట్లాడుతూ..కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా ఉద్యమాలను అణచివేసే కుట్రలు చేస్తున్నాయని ఆరోపించారు. పోలీసుల ముందస్తు అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని అన్నారు. ప్రభుత్వం ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

బిజెపి కార్యకర్తకు ఆర్థిక సహాయం

చౌడపూర్ ఫిబ్రవరి9,ప్రభాతవార్త :

మండల పరిధిలో వీరాపూర్ గ్రామానికి చెందిన బిజెపి బూత్ కార్యదర్శి లింగం యొక్క తల్లి పక్షవాతం బారిన పడింది. విషయం తెలుసుకున్న కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు మారుతి కిరణ్ గౌడ్, గురువారం కార్యకర్త నివాసానికి వెళ్లి, ఆర్థిక సాయం చేసి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షుడు బందయ్య, మండల ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, పుడర్ మండల అధ్యక్షుడు అనిల్, ఓబిసి మోర్చా మండల అధ్యక్షుడు కుమ్మరి వెంకటేశం, సీనియర్ నాయకులు జనార్ధన్, వీరాపూర్ బూత్ కమిటీ అధ్యక్షుడు నర్సింలు, యువ మోర్చా మండల అధ్యక్షుడు శరత్, యువ నాయకులు రాజు, వెంకటేష్, నరేష్, రాజశేఖర్, పటేల్, శ్రీను, రఘు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా భవాని రామలింగేశ్వర స్వామి దేవాలయం ప్రారంభం

-అట్టహాసంగా ముగిసిన ఉత్సవాలు
-కన్నుల పండువగా విగ్రహ ప్రతిష్టాపనోత్సవాలు
-మారుమ్రోగిన శివనామస్మరణ
-భారీగా తరలివచ్చిన భక్తజనం
-దాత రేగట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్మితమైన ఆలయం

ఆమనగల్లులో నూతన అయ్యప్పకొండ శివాలయం వద్ద ధ్వజస్థంభ ప్రతిష్ట చేపడుతున్న భక్తులు

ఆమనగల్లు, ఫిబ్రవరి9, ప్రభాతవార్త:

ఆమనగల్లు పట్టణంలోని అయ్యప్పకొండ వద్ద నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ భవాని రామలింగేశ్వరస్వామి దేవాలయం అట్టహాసంగా ప్రారంభమైంది. ఫిబ్రవరి 07 నుండి 9వరకు మూడురోజుల పాటు ఉత్సవాలను నిర్వహించి దేవాలయాన్ని ప్రారంభించారు. ఉత్సవాల చివరిరోజు గురువారం గణపతి, భవాని, రామలింగేశ్వరస్వామి, నంది, వీరభద్రస్వామి, నాగులు, ధ్వజస్థంభ, శిఖర బలిపీఠం ప్రతిష్టించారు. ఆమనగల్లు పట్టణానికి చెందిన రేగట్టి శ్రీనివాస్ అలియాస్ సహార శ్రీనివాస్ ఆలయాన్ని నిర్మించారు. ఆలయ ప్రారంభోత్స ఉత్సవాలకు వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. కాగా చివరిరోజు విగ్రహ ప్రతిష్ట ఉత్సవాలు అంగరంగా వైభవంగా కన్నుల పండువగా జరిగాయి. ధ్వజస్థంభ దాత గజ్జె నరేష్‌గౌడ్‌ల ఆధ్వర్యంలో ధ్వజస్థంభ, శిఖర బలిపీఠం ప్రతిష్టాపన జరిగింది. కాగా చివరిరోజు గురుసిద్దు మణికంఠ, జాతీయ ఓబిసి కమీషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి, మాజీ సింగిల్ విండో చైర్మన్ తల్లోజు వెంకటయ్య, మున్సిపల్ చైర్మన్ రాంపాల్‌నాయక్, వైస్ చైర్మన్ భీమనపల్లి దుర్గయ్య, కౌన్సిలర్ చెక్కాల లక్ష్మణ్, గోరటి నర్సింహ్మాలు ఉత్సవాలకు హాజరై పూజలలో పాల్గొన్నారు. ఉత్సవాలకు విచ్చేసిన భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో శివచర్య మహాస్వామి, జె. మల్లిఖార్జున్, శివస్వాములు నాగిళ్ళ శ్రీను, బిట్టి సాయిలు, లింగంపల్లి అశోక్, జెజ్జాయిల అంజి, పద్మప్రశాంత్, వెంకటయ్య, గుండ్రాతి కుమార్‌గౌడ్, వెంకట్, బివిఆర్, గణేశ్, మహేశ్, దుర్గ ప్రసాద్, నరేష్, శేఖర్, గుండె యాది, కుమార్, గోవర్ధన్, జంగయ్య, దేవరాజు, శివగౌడ్, నరేష్, శ్రీహరి, సిద్దు, వెంకటేశ్, బాలస్వామి, రాజు, కండెసాయి తదితరులు పాల్గొన్నారు.

రామలింగేశ్వరస్వామిని దర్శించుకున్న జాతీయ ఓబిసి కమిషన్ మాజీ సభ్యుడు ఆచారి

రహదారి మరమ్మతులు చేపట్టాలి

-అధ్వానంగా మారిన రహదారులు

యాచారం, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

మండలంలోని పలు గ్రామాలకు వెళ్లే ప్రధాన రహదారులన్ని గుంతలమయమై అధ్వాన్నంగా తయారయ్యాయి. రహదారులపై అక్కడక్కడా గుంతలు ఏర్పడి ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. యాచారం మండల పరిధిలోని నందివనపర్తి గ్రామంలోని ప్రధాన రహదారి అయిన కుక్క నంది నుండి నందీశ్వరాలయం వరకు రోడ్డు అధ్వాన్నంగా మారింది. మండల కేంద్రంలో నందివనపర్తి వెళ్లే రోడ్డు సుమారు 50 మీటర్ల మేరకు అధ్వాన్నంగా మారింది. బస్టాండ్‌లో నిల్చుంటే దుమ్ము, ధూళితో ప్రయాణీకులు నరకయాతన అనుభవిస్తున్నారు. నల్లవెల్లి గ్రామపంచాయితీ నుండి గ్రామ శివారు వరకు గ్రామ ప్రధాన రహదారి అధ్వాన్నంగా తయారైంది. మాల్, నల్లగొండ చౌరస్తా నుండి పాతమాల వరకు రోడ్డు పరిస్థితి దుర్భరంగా ఉంది. అదే విధంగా మేడిపల్లి గ్రామంలో కూడా ప్రధాన రహదారి పరిస్థితి కూడా అలాగే ఉంది. మరమ్మతుల కోసం సర్పంచ్, కార్యదర్శిల దృష్టికి తీసుకెళ్లినా వారు ఆర్‌అండ్‌బి రోడ్లతో తమకు సంబంధం లేదని వివరించడం చాలా భాదాకరమని పలువురు గ్రామస్తులు పేర్కొంటున్నారు. ప్రమాదకరంగా, ఇబ్బందికరంగా ఉన్న రోడ్లకు చిన్న చిన్న మరమ్మత్తుల గురించి ఆర్‌అండ్‌బి అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించడం భాదాకరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధాన రోడ్డు నుండి వెళ్లే ప్రయాణీకులు నరకయాతన అనుభవిస్తున్నారు. గర్భిణీలు, రోగులు, వికలాంగులు రోడ్డు గుండా ప్రయాణించాలంటే వారు పడుతున్న భాద వర్ణనాతీతం. సంబంధిత గ్రామాల సర్పంచ్‌లు, కార్యదర్శులు, ఉపసర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు సమస్య పరిష్కారం కోసం కృషి చేయాలని పలువురు గ్రామస్తులు కోరుతున్నారు.

యాచారంలో గుంతలమయమైన రహదారి దృశ్యం

రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో పతనం ఖాయం

- పరిగి మాజీ శాసనసభ్యుడు టి రామ్మోహన్‌రెడ్డి ధీమా

పూడూరు మండలం మన్నెగూడలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న మాజీ శాసనసభ్యుడు టి రామ్మోహన్‌రెడ్డి, పక్కన రఘునాథ్‌రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ సతీష్‌రెడ్డి, సురేందర్ తదితరులు

పూడూరు, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :

ప్రజావ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వచ్చే ఎన్నికల్లో పతనం ఖాయం డిసిసి అధ్యక్షుడు, పరిగి మాజీ శాసనసభ్యుడు టి రామ్మోహన్‌రెడ్డి ధీమా వ్యక్తంచేశారు. ఎఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ నిర్వహించిన భారత్ జోడో యాత్రలో భాగంగా పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పిలుపు మేరకు గురువారం వికారాబాద్ జిల్లా పూడూరు మండలం పరిధిలోని ఎన్కెపల్లి హనుమాన్ మందిరంలో పార్టీ శ్రేణులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మన్నెగూడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ జెండాను ఆవిష్కరించి, హాత్ సే హాత్ జోడో యాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన పూడూరులో మాట్లాడుతూ తెలంగాణ ప్రజల మనోభావాలకు అనుగుణంగా ఎన్ని అడ్డంకులు ఎదురైనా యూపీఏ చైర్పర్సన్, కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ గతంలో తీసుకున్న నిర్ణయంతో ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పాలనవల్ల దోపిడీ రాజ్యంగా ఏర్పడిందని ఆరోపించారు. ప్రాణహిత, చేవెళ్ల, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుల ఊసేలేదని, రైతులకు ఇస్తున్న 24 గంటల ఉచిత కరెంటు ఉష్‌కాకిగా మిగిలిందని, పేదలకు ఇస్తామన్న డబుల్ బెడ్రూంలతో అడ్రస్సు గల్లంతు అయ్యిందని ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోని వచ్చిన వెంటనే రైతుల జీవితాల్లో వెలుగులు నింపే విధంగా రూ.2లక్షల రుణమాఫీ, ఇందిరమ్మ రైతు బరోసా పథకం, భూమి ఉన్న రైతులతోపాటు కౌలు రైతులకు ఏడాదికి ఎకరాకు రూ.15వేలు ఇస్తామని వివరించారు. రైతులు పండించిన పంటలకు మద్దత్తు ధరతో కొనుగోలు చేస్తామని, నష్టపోయిన పంటలకు భీమా పథకం, రైతు కూలీలు, కౌలు రైతులకు సైతం వర్తించే విధంగా చర్యలు తీసుకుంటామని, మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకాన్ని వ్యవసాయ రంగానికి అనుసంధానం చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా భారీ ఎత్తున నిర్వహించిన కాన్వాయ్ యాత్ర మన్నెగూడ, పూడూరు, రాకంచెర్ల, సోమన్‌గుర్తిల మీదుగా పరిగి మండలానికి చేరుకుంది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రఘునాథ్‌రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ సతీష్‌రెడ్డి, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు సురేందర్, ఎంపిటిసిలు లక్ష్మణ్, ఆరిఫ్, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శులు పెంటయ్య, శ్రీనివాస్, బాదాం శ్రీనివాస్‌గుప్తా, శ్రీనిపా స్‌రెడ్డి, పార్టీ నాయకులు మోయిన్, ఎండి సయ్యద్, నర్సింలు, తాజుద్దీన్, సల్లావుద్దీన్, పలు గ్రామాల ప్రజా ప్రతినిధులు, పరిగి నియోజకవర్గంలోని కుల్కచెర్ల, పరిగి, దోమ, గండీడ్, మహ్మదాబాద్, చౌడాపూర్ మండలాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి: చైర్మన్

పోచారం మున్సిపల్ 8 వ వార్డులో కంటి వెలుగు వైద్య శిబిర ప్రారంభోత్సవంలో పాల్గొన్న చైర్మన్ బి. కొండల్ రెడ్డి తదితరులు

ఘట్‌కేసర్ రూరల్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:

కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపల్ పరిధి లోని 8 వ వార్డులో ఏర్పాటు చేసిన కంటి వెలుగు వైద్య శిబిరాన్ని గురువారం చైర్మన్ రిబ్బన్ కత్తిరించి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ అంధత్వ నివారణకుగాను ప్రభుత్వమే ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులతో పాటు కంటి అద్దాలు ఉచితంగా అందజేస్తుందని అన్నారు. ఇంకా అవసరమైన వారికి కంటి పరీక్షలు సైతం చేస్తారని ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. స్థానిక మున్సిపల్ కౌన్సిలర్ బైరు హీమ అధ్యక్షతన జరిగిన కంటి వైద్య శిబిర ప్రారంభోత్సవంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్, కమి షనర్ అర్ర సురేశ్, మాజీ ఎంపీటీసీ చెర్కు బద్రీనారాయణ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు బైర అయిలయ్య కురుమ, బద్దం జగన్‌మోహన్ రెడ్డి, సామల బుచ్చి రెడ్డి, చక్రపాణి, ఎ. బాల్‌రెడ్డి, దుర్గయ్య, సంజీవ, పద్మనాభం, వాణి, మాధవి, అరుణ, రేణుక తదితరులు పాల్గొన్నారు.

ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటాం : శేఖర్‌రెడ్డి

యాచారం, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

ఆపదలో ఉన్న వారికి తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని బిఎన్‌రెడ్డి ట్రస్టు చైర్మన్ బిలకంటి చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని నంది వనపర్తి గ్రామానికి చెందిన గుంటోజు కుమారస్వామి మృతి చెందగా ఆయన భాదిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలిపారు. గ్రామంలో ఉన్న నిరుపేదలకు, ఆపదలో ఉన్న వారికి ట్రస్టు ఆధ్వ ర్యంలో నిరంతర సేవలందిస్తామన్నారు. కుమారస్వామి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసి వారికి మనోధైర్యం కల్పించారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోండి : ఎంపిపి

కంటివెలుగును ప్రారంభిస్తున్న ఎంపీపీ

దౌల్తాబాద్, ఫిబ్రవరి 09, ప్రభాతవార్త:

కంటివెలుగును సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ పటేల్ విజయ్ కుమార్ అన్నారు. గురువారంరోజు దౌల్తాబాద్ మండలంలోని ఈర్లపల్లి గ్రామంలో సర్పంచ్ సాయిలు, ఉపసర్పంచ్ రమాదేవిలతో కలసి కంటివెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామస్థులు గ్రామంలో ఏర్పాటుచేసిన కంటివెలుగు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని గ్రామస్థులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ సెక్రెటరీ కిషన్, కంటివెలుగు క్యాంప్ మెడికల్ ఆఫిసర్ డా. తుల్జారాం, హెల్త్ సూపర్‌వైజర్ వజ్రమల, పిఎన్ఎంఓ రమేష్, డీఈఓ కృష్ణ, ఎఎన్ఎంలు నర్సమ్మ, మంజుల, ఆశావర్కర్‌లు, అంగన్‌వాడీ టీచర్ పద్మమ్మ, మహిలా సంఘం అధ్యక్షురాలు లక్ష్మి, వార్డుమెంబర్‌లు, గ్రామపెద్దలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

శ్రీశైలానికి బయలుదేరిన శివస్వాములు

దౌల్తాబాద్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:

దౌల్తాబాద్ మండల పరిధిలోని ఈర్లపల్లి గ్రామానికి చెందిన శివస్వాములు గురువారం శ్రీశైలానికి బయలుదేరి వెళ్ళారు. గ్రామంలో ఉ న్న శివాలయంలో ఆలయ పూజారిచే ప్రత్యేక పూజలు నిర్వహించి ఇరుముడిలతో శ్రీశైలానికి పాదయాత్రగా బయలుదేరారు. ఈ సం దర్భంగా శివస్వాములు మాట్లాడుతూ...శివరాత్రి పర్వదిన్నాన్ని పురస్కరించుకొని శ్రీశైలంలో వెలసిన మల్లీకార్జునస్వామిని దర్శించుకో బోతున్నట్లు వారు తెలిపారు.

ఇరుముడిలతో శ్రీశైలానికి కాలినడకన బయలుదేరిన శివస్వాములు

ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు పారదర్శకంగా చేపట్టాలి

-తపాస్ జిల్లా గౌరవ అధ్యక్షులు వెంకటయ్య

తపాస్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న జిల్లా గౌరవ అధ్యక్షులు వెంకటయ్య తదితరులు

కొడంగల్, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

ప్రభుత్వం చేపడుతున్న ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల ప్ర క్రియను పాదర్శకంగా చేపట్టాలని తెలంగాణా ప్రాంత ఉపాధ్యాయ సంఘం(తపాస్) జిల్లా గౌరవ అధ్యక్షులు వెంకటయ్య డిమాండ్ చేశారు. గురువారం కొడంగల్ పట్టణంలోని జడ్పీహెచ్ఎస్ బాలికల ఉన్నత పాఠశాలలో తపాస్ ఆధ్వర్యంలో 2023 నూతన సంవత్సర క్యాలెండర్‌ను అవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...ఉపాదా యుల సమస్యలను పరిష్కరించడంలో తెలంగాణా ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఎల్లప్పుడు ముందుంటుందన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం చేపడుతున్న ఉపాధ్యాయ బదిలీలు, ప్రమోషన్‌లలో ఎలాంటి అవకతవకలకు తావివ్వకుండా పారదర్శకంగా చేపట్టాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ పాఠశాల క్లస్టర్ ప్రధానో పాధ్యాయురాలు ప్రసన్న, తపాస్ కొడంగల్ మండల శాఖ అధ్యక్షులు నారాయణ, ప్రధాన కార్యదర్శి ఇల్లూరి క్రాంతికుమార్, గౌరవ అధ్యక్షులు రాములు, ఉపాధ్యక్షులు బల్లయ్య, జిల్లా కార్ య వర్గ సభ్యులు పృథ్వీసింగ్, బాలరాజు, కోషాధికారి కృష్ణయ్య, మొగులప్ప, డివిజన్ ఇంచార్జ్ సిద్దు మల్లేష్ పాల్గొన్నారు.

పెద్దమంగళారం గ్రామంలో శివస్వాముల మహాపడిపూజ

మొయినాబాద్, ఫిబ్రవరి 09, ప్రభాతవార్త :

శివనామ స్మరణంతో మారుమోగిన పెద్దమంగళారం గ్రామం, మొయినాబాద్ మండలంలోని పెద్ద మంగళారం గ్రామంలో ఎల్గని లక్ష్మియాదయ్య గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన శివసాముల జ్యోతిర్లింగాల మహాపడిపూజ కార్యాక్రమం భక్తులందరిని శివనామ స్మరణంతో ముక్తులను చేసింది, ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు బక్కని నర్సింహులు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. గురువారం పెద్దమంగళారం శివనామ స్మరణంతో మారుమోగింది. శివమాల వేసుకున్న భక్తులు ముక్తకలంతో శివనామ జపముతో, భక్తి, శ్రద్దలతో పెద్ద ఎత్తున పూజా కార్యాక్రమం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో బక్కని నర్సింహులు ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివుని ఆజ్ఞాలేనిది చీమైనకుట్టదని శివును భక్తి శ్రద్దలతో కోలిస్తే, కోరికలు తీరుతాయని, భక్తులకు కావాల్సిన కోరికలను తీర్చేది శివుడే అని అన్నారు, భక్తి శ్రద్దలతో మంచి నడవడిక అలవర్చుకుంటారిని అన్నారు, ఈ కార్యక్రమంలో చేవెళ్ల పార్లమెంట్ నాయకులు గూడెం సుబాష్ యాదవ్, కోమ్మిడి వెంకట్ రెడ్డి, ఆకూల పద్మారావు, కోడిచెర్ల భిక్షపతి యాదవ్, బీసిసెల్ నాయకులు పోలంపల్లి అశోక్, కత్తి తమేదం, మాణిక్యం, రాఘవులు, రాజేంద్రనగర్ నియోజకవర్గ, మేడ రామేశ్వర్‌రావు, శేఖర్ రెడ్డి, కోడంగల్ నియోజకవర్గం నాయకులు బాల కిషోర్ యాదవ్, మహే శ్వరం నియోజకవర్గ ముఖ్య నాయకులు జగదీష్‌రెడ్డి, దివాకర్, జూబ్లిహిల్స్ నియోజకవర్గ దుర్గారావు, చేవెళ్ల పార్లమెంట్ ముఖ్య నాయకులు అంజనేయు లు, ఇంద్రారెడ్డి, సత్యనారాయణ, రాజుగౌడ్, శరీఫ్, సుదాకర్‌రెడ్డి, మండల పార్టీ నాయకులు, కార్యాకర్తలు, పెద్దమంగళారం గ్రామ భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం విజయంతం

రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న లయన్స్‌క్లబ్ సభ్యులు

కొడంగల్, ఫిబ్రవరి 9ప్రభాతవార్త :

కొడంగల్ లయన్స్‌క్లబ్ అధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతమైంది. గురువారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించిన కంటి వైద్య శిబిరంలో కొడంగల్‌తో పాటు పరిసర గ్రామాల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. శిబిరానికి తరలివచ్చిన వారికి కంటి వైద్య సిబ్బంది కంటి పరీక్షలు నిర్వహించారు. కంటి శుక్లాలు ఉన్న 35 మందిని గుర్తించి ఉచిత ఐఓఎల్ శస్త్ర చికిత్సల నిమిత్తం వారిని మహబుబ్‌నగర్‌లోని రాంరెడ్డి కంటి ఆసుపత్రికి తరలించినట్లు లయన్స్‌క్లబ్ ప్రధాన కార్యదర్శి దాసప్పయాదవ్, శివరాజ్‌పాటిల్, మురారి వశిష్ట, కేవీ. రాజేందర్, మునీర్‌లు తెలిపారు. కంటి వైద్య శిబిరానికి వచ్చిన వారికి లయన్స్‌క్లబ్ అధ్వర్యంలో పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు లయన్స్‌క్లబ్ అధ్వర్యంలో పేదలకు ప్రతి నెల ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో కంటి వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

హాత్ సే హాత్ యాత్రకు ప్రజల అపూర్వ స్పందన

-తెలంగాణలో రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌దే పీఠం

కొత్తూర్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త :

అమ్మ నేను నీ బిడ్డని.... తల్లి....అక్కా, చెల్లి అంటూ కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ హాత్ సే హాత్ జోడో యాత్రలో దూసుకుపోతున్నారు. కాంగ్రెస్ పార్టీ కొత్తూర్ మండల అధ్యక్షుడు హరినాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం కొత్తూర్ మండలంలోని మల్లాపూర్‌తాండ, మల్లాపూర్ తాండ, మక్తగూడ, గూడూరు, రెడ్డిపాలెం, కుమ్మరిగూడ, అక్విన్‌గూడ, తీగాపూర్, ఫాతిమాపూర్, స్టేషన్ తిమ్మాపూర్, తిమ్మాపూర్ చౌరస్తా వరకు యాత్ర కొనసాగించారు. పంటచేలు, చెకల్లో కలియ తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ డిక్లరేషన్ గురించి మహిళా రైతులకు వీర్లపల్లి శంకర్ ఓపికగా వివరిస్తున్నారు. గ్రామాల్లో ప్రజల వద్దకు వెళ్లి గడపగడపకు కాంగ్రెస్ పార్టీ చేయబోయే అభివృద్ధి గురించి వివరిస్తున్నారు. అమ్మలు, అక్కలు, చెల్లెళ్లు